
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



SINCE: 1984
చైతన్య కాలేజ్
Cell: 93908 22625
ONE SITTING (For Discontinued)
B.Tech, M.Tech, Diploma
M.B.A, M.C.A, M.Sc, M.A.
B.A, B.Com, B.Sc, B.B.A,
U.G.C. Recog. Universities
10th & Inter TOSS / APOSS / NIOS

డైరెక్టర్: బి.వి. త్రినాథ్ M.A, M.Ed, M.Phil, L.L.B



| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 171 | ది.8-10-2026 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 171 | Date : 8-10-2026 | Thursday | Pages : 8 | Rs.1/- |


## 50 ఏళ్లొచ్చేంత వరకు అడవుల్లో గడిపా.. పర్వతాల్లో కలియతిరిగా - ప్రధాని మోదీ ఎమోషనల్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 7 (వార్తాప్రభ):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీవితంలో చిరస్మరణీయంగా మిగిలిపోనుంది. సరిగ్గా పాతికేళ్ల కిందట అంటే.. 2001 అక్టోబర్ 7వ తేదీన ఆయన ప్రజా జీవితంలో అడుగు పెట్టారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఏకధాటిగా ప్రజా జీవితంలోనే కొనసాగుతున్నారు. అప్పుడా రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఇప్పుడు ప్రధానమంత్రిగా దేశానికి సేవలు అందిస్తూనే వస్తోన్నారు. ముఖ్యమంత్రిగా గానీ, ప్రధానిగా గానీ.. ఈ 25 సంవత్సరాల్లో ఒక్క రోజు కూడా విరామం రాలేదు.

**సేవా జ్యోతిలో మోదీ ప్రసంగిస్తూ...** ప్రజాసేవలో 25 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ రాజధానిలో నిర్వహించిన "సేవా జ్యోతి" కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. పలు అంశాలపై మాట్లాడారు. తన అంతరంగాన్ని బయటపెట్టారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడానికి ముందు గడిపిన తన పూర్వ జీవితాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఓ దశలో భావోద్వేగాలకు గురయ్యారు.

పదవుల కోసం పరుగెత్తలేదు.. తాను ఏనాడూ వ్యక్తిగత రాజకీయ ఆకాంక్షల కోసం లేదా పదవుల కోసం పరుగెత్తలేదని, ఒక నిర్దుష్ట మహత్తర లక్ష్యం కోసమే తన జీవితాన్ని అంకితం చేశానని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ప్రభుత్వాధినేతగా పాతికేళ్ల పాటు సాగిన ఈ సుదీర్ఘ ప్రయాణాన్ని ఓ గొప్ప ఘనతగా ప్రజలు భావిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ రాజకీయ సుదీర్ఘ ప్రయాణం తనకు మాత్రం ఆత్మస్తుతి కోసమో, వ్యక్తిగతంగా వేడుక చేసుకోవాల్సిన సందర్భమో కాదని భావిస్తోన్నట్లు చెప్పారు.

**ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆలోచన లేదు..** 50 ఏళ్ల వయస్సు వచ్చేంతవరకు తాను అడవుల్లో గిరిజనుల మధ్య గడిపానని, పర్వత ప్రాంతాల్లో ఎంతో నిరాడంబరంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వచ్చానని ప్రధాని మోదీ అన్నారు. ఆ తర్వాత బీజేపీలో చేతినిండా బాధ్యతలు ఉండే సంస్థాగత కార్యకర్తగానే సుదీర్ఘకాలం సేవలందించానని గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో పార్టీ తరఫున ఎన్నో ఎన్నికల వ్యూహాల్లో పాలుపంచుకున్నప్పటికీ, తాను స్వయంగా ఎన్నికల బరిలో పోటీ చేయాలనే ఆలోచన ఎన్నడూ చేయలేదని ఆయన వివరించారు.

## రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా ఢిల్లీ లో ముఖ్యమంత్రి చంద్రబాబు

- ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ, రాష్ట్ర ప్రాజెక్టులపై చర్చ
- గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టుపై ప్రధానంగా చర్చ
- రెండు రోజుల పర్యటనలో ప్రధాని, పలువురు కేంద్ర మంత్రులతో సమావేశం
- విశాఖ మెట్రో, పోలవరం, పుష్కరాల నిధులపై విజ్ఞప్తి చేసే అవకాశం
- రేపు సీఐఐ సదస్సులో పాల్గొననున్న ముఖ్యమంత్రి





**న్యూఢిల్లీ, అక్టోబర్ 7 (వార్తాప్రభ):** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దే ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లే విషయంలో జిల్లాల వారీగా చేపట్టాల్సిన కార్యాచరణపై కేంద్రమంత్రికి వివరించారు. గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు అందిస్తున్న ప్రోత్సాహం పట్ల ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయవాడ ఉత్సవ్ కు రావాలంటూ నిర్మలను చంద్రబాబు ఆహ్వానించారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఢిల్లీకి చేరుకున్న చంద్రబాబుకు టీడీపీ ఎంపీలు, నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీలతో సహా పలువురు కేంద్ర మంత్రులతో భేటీ కానున్నారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా ఈ సమావేశాలు జరగనున్నాయి. ఈ పర్యటనలో భాగంగా విశాఖ మెట్రో రైల్, బీచ్ కారిడార్ ప్రాజెక్టులకు అనుమతులు, ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన కరవు పరిస్థితుల నుంచి గట్టెక్కేందుకు ప్రత్యేక నిధులు, వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నిర్వహణకు కేంద్ర సహకారం వంటి అంశాలపై చంద్రబాబు విజ్ఞప్తి చేయనున్నారు. వీటితో పాటు గోదావరి వరద జలాల సద్వినియోగం, నదుల అనుసంధానంపై కూడా చర్చించనున్నారు. రేపు (అక్టోబర్ 8) మధ్యాహ్నం ఢిల్లీలో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సు కర్టెన్ రైజర్‌లో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయెల్‌తో కలిసి చంద్రబాబు పాల్గొంటారు. పర్యటన ముగించుకుని రేపు రాత్రికి ఆయన తిరిగి అమరావతికి రానున్నారు. ఇదే సందర్భంగా, ప్రధాని మోదీ 25 ఏళ్లుగా నిరంతరాయంగా కార్యనిర్వాహక పదవుల్లో కొనసాగుతున్నందుకు చంద్రబాబు ఆయన నాయకత్వ పటిమను ప్రశంసించారు. స్పష్టమైన దార్శనికత, నిజాయతీ, క్రమశిక్షణే ఆయన విజయానికి కారణమని పేర్కొన్నారు.

## మోడీకి మళ్లీ జగన్ ఝలక్..! ఛీఫ్ జస్టిస్ ఉండాల్సిందే..!



**న్యూ ఢిల్లీ , అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** కేంద్ర ఎన్నికల సంఘంలో కమిషనర్ల నియామక చట్టంలో కేంద్రంలో 2023లో మార్పులు చేసింది. ఎన్నికల కమిషనర్ల నియామకాలు చేసే కమిటీలో ఉండే ముగ్గురు సభ్యుల్లో ప్రధాని, విపక్ష నేతతో పాటు సుప్రీంకోర్టు ఛీఫ్ జస్టిస్ కూడా ఉండేవారు. అయితే దీన్ని మార్చి ప్రధాని, విపక్ష నేతతో పాటు ప్రధాని సిఫార్సు చేసే కేంద్రమంత్రి మాత్రమే ఉండేలా పార్లమెంట్ లో చట్ట సవరణ చేశారు. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలైనా వీటిపై విచారణ మాత్రం మూడేళ్లుగా ముందుకు సాగలేదు. అయితే తాజాగా సుప్రీంకోర్టు దీనిపై విచారణ చేపట్టినా, ద్విసభ్య ధర్మాసనంలో ఉన్న ఇద్దరు సభ్యులు దీని రాజ్యాంగ బద్ధతను తేల్చే విషయంలో వేర్వేరు తీర్పులిచ్చారు. దీంతో ఈ వివాదం ఇప్పుడు ఛీఫ్ జస్టిస్ కోర్టుకు చేరింది. ఆయన త్వరలో దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అయితే ఆ లోపే కేంద్ర ఎన్నికల సంఘంలో వివాదాలు చెలరేగడం, ఎస్ఐఆర్ ప్రక్రియపై కీలక నిర్ణయాన్ని ఎన్నికల కమిషనర్లకు తెలియకుండా సీఈసీ జ్ఞానేష్ కుమార్ తీసేసుకున్న వ్యవహారం వివాదాస్పదమైంది. దీనిపై ఇప్పుడు ఢిల్లీలో, ముంబైలో, అలాగే దేశంలోని ఇతర రాష్ట్రాల్లోనూ ఆందోళనలు కొనసాగుతున్నాయి.

## 92 శాతం మద్యం దుకాణాల పునరుద్ధరణ, కేటాయింపు



**అమరావతి,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** 2026--27 ఎక్సైజ్ పాలసీ కింద రాష్ట్రంలో మొత్తం 3,736 మద్యం దుకాణాలకు గాను ఇప్పటికే 2,929 దుకాణాల లైసెన్సులు పునరుద్ధరించామని, మరో 517 దుకాణాలను అక్టోబర్ 8న లాటరీ ద్వారా కేటాయించనున్నట్లు ఎక్సైజ్ కమిషనర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. దీంతో మొత్తం 3,446 దుకాణాల పునరుద్ధరణ లేదా కేటాయింపు పూర్తవుతుందని, ఇది మొత్తం దుకాణాల్లో సుమారు 92 శాతం అని పేర్కొన్నారు. 2024--26 ఎక్సైజ్ లైసెన్స్ కాలం సెప్టెంబర్ 30తో ముగియడంతో, ప్రభుత్వం అక్టోబర్ 1, 2026 నుంచి సెప్టెంబర్ 30, 2027 వరకు కొత్త ఎక్సైజ్ పాలసీని అమల్లోకి తీసుకొచ్చింది. ఈ పాలసీ ప్రకారం ఇప్పటికే ఉన్న మద్యం దుకాణాల లైసెన్సుల పునరుద్ధరణకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. మొత్తం నోటిఫై చేసిన దుకాణాల్లో 2,929 దుకాణాలు పునరుద్ధరించబడ్డాయి. ఇందులో గీత కులాలకు కేటాయించిన దుకాణాలు కూడా ఉన్నాయి. అక్టోబర్ 8న 517 దుకాణాల కేటాయింపు పూర్తయిన తర్వాత ఇంకా 290 దుకాణాలు మిగులుతాయని, వాటికి విడిగా నోటిఫికేషన్ జారీ చేసి కేటాయింపు ప్రక్రియ చేపడతామని శ్రీధర్ తెలిపారు. మిగిలిన దుకాణాలతో పాటు గతంలో పనిచేయని దుకాణాలు కలిపి మొత్తం 807 దుకాణాలను లాటరీ ద్వారా కేటాయించేందుకు నోటిఫై చేశారు.

## స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ దూకుడు.. తొలి అభ్యర్థి ప్రకటన



**విజయవాడ,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** స్థానిక సంస్థల ఎన్నికలపై వైఎస్సార్‌సీపీ దూకుడు పెంచింది. ఎన్నికల కసరత్తు వేగం పుంజుకుంటున్న వేళ.. తొలి మేయర్ అభ్యర్థిని బుధవారం ప్రకటించింది. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి పేరును ఖరారు చేసింది. దీంతో నెల్లూరు నగర రాజకీయాల్లో ఎన్నికల వేడి మరింత పెరగనుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడం, బలమైన అభ్యర్థులను ఎంపిక చేయడం, నగర స్థాయిలో ఎన్నికల వ్యూహాన్ని ఖరారు చేయడం కోసం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దృష్టి సారించారు. పార్టీ కీలక నేతలతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో నెల్లూరు మేయర్ అభ్యర్థి ప్రకటనతో మిగిలిన నగరాలు, పట్టణాల్లోనూ పార్టీ అభ్యర్థుల ఎంపికపై ఆసక్తి నెలకొంది. నెల్లూరు రాజకీయాల్లో ఆనం కుటుంబానికి ఉన్న ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని విజయ్‌కుమార్‌రెడ్డిని బరిలోకి దింపాలని వైఎస్సార్‌సీపీ నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఆయన గతంలో వైఎస్సార్‌సీపీలో కీలక బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం నెల్లూరు మేయర్ పదవి కోసం ప్రధాన పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. రిజర్వేషన్లు ఖరారయ్యే ప్రక్రియతో పాటు కార్పొరేషన్‌లోని డివిజన్లకు అభ్యర్థుల ఎంపికపైనా కసరత్తు జరుగుతోంది. ఈ నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ తొలి అభ్యర్థిని ప్రకటించడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

## వేగమే ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకత

- పెట్టుబడులకు, పరిశ్రమలకు రాష్ట్రం స్వర్గధామంగా మారుతోంది
- కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు







**విశాఖపట్నం,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** ఎన్ని అవరోధాలు వచ్చినా ప్రధాని మోదీ నాయకత్వంలో 7.8 వృద్ధి రేటుతో భారత దేశం ఎదుగుతోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. బుధవారం నాడు విశాఖపట్నం ఐఐఎంలో జరిగిన సీఐఐ ప్రాంతీయ సదస్సుకి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రామ్మోహన్ నాయుడు.. 25 సంవత్సరాలుగా ఒక్కరోజు కూడా విరామం లేకుండా దేశ సేవలో నిమగ్నమై పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ల ఆలోచనలు, నాయకత్వంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో వేగంగా పయనిస్తోందన్నారు. ఈ అభివృద్ధి ప్రయాణంలో ప్రధాన ఇంగ్రీడియంట్‌గా నారా లోకేష్ మారారని పేర్కొన్నారు. "టైమే ఇప్పుడు పెట్టుబడి" అని రామ్మోహన్ నాయుడు అన్నారు. పెట్టుబడిదారులకు ప్రాజెక్టులను వేగంగా ప్రారంభించడమే కీలకమని, ఏపీఐఐసీ సింగిల్ విండో మెకానిజం ద్వారా 6 నుంచి 12 నెలల్లో అనుమతుల ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. దీంతో పెట్టుబడిదారులు రాష్ట్రంలో వేగంగా పరిశ్రమలను స్థాపించేందుకు ముందుకు వస్తున్నారని చెప్పారు. చంద్రబాబు నాయుడు వచ్చే 25 ఏళ్లలో జరగబోయే అభివృద్ధిని ముందుగానే ఊహించి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. విశాఖపట్నం గేట్‌వే ఆఫ్ ఎకానమీ గా దేశంలో గుర్తింపు పొందుతోందని, అన్ని రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ ఆలోచన ఎంతో గొప్పదని రామ్మోహన్ నాయుడు అన్నారు.

**భోగాపురం విమానాశ్రయం ఆర్థిక అభివృద్ధిలో కీలక భాగస్వామి..** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి విజయ ప్రస్థానంలో భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందంగా ఉందని కేంద్ర మంత్రి అన్నారు. కేవలం 31 నెలల్లో విమానాశ్రయ నిర్మాణం పూర్తవడం, నిర్ణీత గడువుకు ఆరు నెలల ముందుగానే ప్రాజెక్టు పూర్తిచేయడం రాష్ట్రంలో ప్రాజెక్టుల అమలులో ఉన్న వేగానికి నిదర్శనమన్నారు. కేంద్రం, రాష్ట్రం మధ్య మ్యూచువల్ రెస్పెక్ట్‌తో బంధం మరింత బలపడిందని రామ్మోహన్ నాయుడు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నూతన ఆలోచనలతో దేశాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని, పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడిగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్రానికి రైల్వే జోన్ రావడం కూడా కీలక పరిణామమని పేర్కొన్నారు.


మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E. P. No. 113 / 2025
in
O. S. No. 400 / 2024

Between:
పోలగాని నాగరాజు ------D. Hr
మరియు
పుప్పాల సాయి కుమార్ ------J. Dr

**To. J.Dr :**
పుప్పాల సాయి కుమార్, S/o.రాంబాబు, D.No.3/175, దేశాయిపేట, మచిలీపట్నం.

పై నెంబరు E. P. లో J. Dr అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది 16.10.2026 నకు వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం గం. 10.30ని. లకు పైకోర్టు వారి యెదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేని యెడల మీపరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియ చేయడమైనది.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

**నున్నా అరవింద కుమార్**
D. Hr **తరపున న్యాయవాది**
**మచిలీపట్నం**


## పతకం ఒక్కటే కాదు.. పీ4 స్ఫూర్తికి ఘన విజయం!

– ఫలించిన జిల్లా కలెక్టర్ చొరవ.. కృపారావు బంగారు విజయం



**విజయవాడ, అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** కెనడాలో ఇటీవల జరిగిన కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో జి.కొండూరు మండలం, వెంకటాపురం గ్రామానికి చెందిన క్రీడాకారుడు సంకు కృపారావు బంగారు పతకం సాధించి ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గుర్తింపు తెచ్చారు. ఈ విజయం వెనుక ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం పీ4 స్ఫూర్తి పథం కూడా ఉంది. క్రీడాకారున్ని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బుధవారం కలెక్టరేట్‌లో అభినందించారు. మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయ స్థాయి పోటీలో పాల్గొనేందుకు అవసరమైన ఆర్థిక సహాయం కోసం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశను ఇటీవల కృపారావు కుటుంబ సభ్యులు ఆశ్రయించారు. ప్రతిభకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో కలెక్టర్ లక్ష్మీశ వెంటనే స్పందించి.. పీ4 ద్వారా సహకారం అందేలా చొరవచూపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పీ4 కార్యక్రమం ద్వారా మార్గదర్శిగా ముందుకు వచ్చిన సెంటిని బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను క్రీడాకారుడికి సహాయం అందించేలా అనుసంధానించి.. రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇప్పటికే వివిధ జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన కృపారావు కెనడాలో ఇటీవల జరిగిన కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించారు. అంతేకాకుండా ఛాంపియన్ ఆఫ్ ది ఛాంపియన్‌గా నిలిచారు. ఆయన సంకల్పం సాకారం కావాలని, ఆయన విజయంతో ఎన్టీఆర్ జిల్లా పేరు అంతర్జాతీయ క్రీడా వేదికపై మార్మోగాలని కలెక్టర్ లక్ష్మీశ గతంలో ఆకాంక్షించగా అది నేడు నిజమైంది.

## స్థానిక ఎన్నికలు, ముహూర్తం - ఎన్నికల సంఘం కీలక నిర్ణయం




**అమరావతి , అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** ఏపీలో స్థానిక ఎన్నికల కు రంగం సిద్ధం అవుతోంది. ఎన్నికల సంఘం.. పార్టీలు ఇప్పటికే కసరత్తు వేగవంతం చేసాయి. సుప్రీంకోర్టులో బీసీ రిజర్వేషన్ల పై తీర్పు వెలువడిన తరువాత షెడ్యూల్ ను ప్రకటించేలా కార్యాచరణ సిద్ధం అవుతోంది. రిజర్వేషన్ల ఖరారు తరువాత పార్టీలు అభ్యర్థులను ప్రకటించనున్నారు. ఈ సమయంలో ఎన్నికల సంఘం కీలక ప్రకటన చేసింది. అదే విధంగా ఎన్నికల నిర్వహణ పైన కొత్త నిర్ణయాలతో సమాయత్తం అవుతోంది. రాష్ట్రంలో స్థానిక ఎన్నికలకు కసరత్తు వేగవంతం అయింది. ఎన్నికల సంఘం ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ – పంచాయితీ పోల్ కోసం పోలింగ్ బూత్ లను ఖరారు చేసింది. సిబ్బంది నియామకం పైనా వివరాలు సేకరిస్తోంది. ఇక.. ఎన్నికల నిర్వహణకు సంబంధించి క్షేత్ర స్థాయిలో కొనసాగుతున్న ఏర్పాట్లను సమీక్షించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్రపునేఠ గురువారం విజయవాడలోని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయంలో కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ నగర పోలీసు కమిషనర్లతో సమావేశం కానున్నారు. వీరితో పాటు ఆయా జిల్లాల జెడ్పీ సీఈవోలు, డీపీవోలు, నగర, పట్టణ మున్సిపల్ కమిషనర్లతో కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఈ రోజు (బుధవారం) ఈ సమావేశం నిర్వహణకు ఏర్పాటు చేయగా, రాష్ట్ర మంత్రివర్గ సమావేశం కారణంగా సమావేశం రేపటికి వాయిదా పడింది. ఈ సమావేశంలో ఎప్పుడు షెడ్యూల్ ప్రకటన చేసినా.. సిద్దంగా ఉండాలని స్పష్టం చేసే అవకాశం ఉంది. కాగా.. ఎన్నికల వ్యయ పరిమితి పైనా అధికారులు స్పష్టత ఇచ్చారు. రాష్ట్ర ఎన్నికల సంఘం గైడ్‌లైన్స్ ప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ వార్డు సభ్యుడు రూ. 2 లక్షలు, మున్సిపాలిటీ వార్డు సభ్యుడు రూ. 1.5 లక్షలు, నగర పంచాయతీ వార్డు సభ్యుడు లక్ష రూపాయలు మాత్రం ఖర్చు చేయాల్సి ఉంటుంది. బరిలో నిలిచే అభ్యర్థులు చేస్తున్న ఖర్చులని ప్రత్యేక అధికారుల టీమ్‌లు నిశితంగా పరిశీలించనున్నాయి. మరో వైపు పార్టీలు సైతం ఎన్నికలకు సిద్ధం అవుతున్నాయి. కూటమి పార్టీలు కొత్త ఫార్ములా తో మూడు పార్టీలకు సీట్ల కేటాయింపు పైన ముందుకు వెళ్లాలని డిసైడ్ అయ్యాయి. అటు మాజీ సీఎం జగన్ పార్టీ నేతలకు స్థానిక పోరు పైన దిశా నిర్దేశం చేసారు. ప్రతీ చోటా పార్టీ అభ్యర్థి బరిలో ఉండాల్సిందేనని స్పష్టం చేసారు. అభ్యర్థులను ఖరారు చేస్తు న్నారు. దీంతో.. సుప్రీం తీర్పు తరువాత ఎన్నికల షెడ్యూల్ విడుదలకు సర్వం సిద్ధం చేస్తున్నారు.

## డిప్యూటీ కమిషనరుకు యార్లగడ్డ శ్రీనివాసరావు సన్మానం



**మోపిదేవి/అవనిగడ్డ,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల ఈఓ దాసరి శ్రీరామవరప్రసాదరావు స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర –2026 ఉత్తమ అవార్డు అందుకున్న సందర్భంగా మోపిదేవి దేవాలయంలో నారా లోకేష్ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. మోపిదేవి దేవస్థానం దినదినాభివృద్ధి సాధిస్తున్న నేపథ్యంలో దేవస్థానానికి వస్తున్న వేలాది భక్తులకు, సౌకర్యాలు కల్పించటం, చక్కటి దర్శనభాగ్యం కలిగించి ప్రభుత్వం ద్వారా అవార్డు అందుకోవటం అభినందనీయం అన్నారు.

## సీనియర్ వైసీపీ లీడర్ ను పరామర్శించిన వైసీపీ పెద్దలు



**విస్సన్నపేట,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో వైసీపీ సీనియర్ నాయకులు రామవరపు శ్రీనివాసరావును వైద్య సేవల పొందే తమ స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో మండల వైసీపీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు సారధ్యంలో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి కుటుంబరావు,జిల్లా నాయకులు ప్రకాష్ ,లాలయ్య, నాంచారయ్య, దస్తగిరి ,రాజేష్,సీతయ్య, భాష, విక్రమ్, దుర్గ, శేషగిరి శీలం శ్రీను సోషల్ మీడియా ఇంచార్జ్ సుభాని తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## జన్మదినోత్సవ ఉత్సవ సంబరాలు జరిపిన వైసిపి



**విస్సన్నపేట,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** స్థానిక మండల వైసీపీ కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షులు నెక్కలపు వెంకట కుటుంబరావు జన్మదిన ఉత్సవ మహోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, జిల్లా నాయకులు ప్రకాష్ వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులుగా సుదీర్ఘకాలంగా కుటుంబరావు పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు రాజకీయ చతురతతో ఎన్నెన్నో ఎన్నికలను ప్రత్యక్షంగా ఎదుర్కొన్నారని అధికారంలో అయినా ప్రతిపక్షంలోనైనా తాను వైసీపీ పార్టీకి వెన్నుదన్నుగా ఉండటం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు అని వారు కొనియాడారు.

## రీసర్వే పూర్తయిన మల్లెల రెవెన్యూ గ్రామంలో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ



**తిరువూరు,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రీసర్వే కార్యక్రమంలో భాగంగా తిరువూరు మండలం మల్లెల రెవెన్యూ గ్రామంలో రీసర్వే ప్రక్రియను పూర్తి చేసి, రైతుల భూముల హద్దులు, విస్తీర్ణాలను నిర్ధారించారు. రీసర్వే ద్వారా భూములకు సంబంధించిన వివరాలను ఖచ్చితంగా నమోదు చేసి మల్లెల రెవెన్యూ గ్రామంలో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కొలికపూడి శ్రీనివాసరావు తిరువూరు రెవెన్యూ డివిజన్ అధికారి ఏ. కుమార్ మల్లెల గ్రామ రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను అందజే శారు. రీసర్వే ద్వారా భూముల వివరాలు, హద్దులు స్పష్టంగా నమోదు కావడంతో రైతులకు భవిష్యత్తులో భూ సంబంధిత సమస్యలు తగ్గడంతో పాటు, భూమిపై హక్కులకు సంబంధించిన అధికారిక ఆధారం మరింత పటిష్ఠంగా ఉంటుందని అధికారులు తెలిపారు. తిరువూరు మండల తహసీల్దార్ , రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సన్మానం



**తిరువూరు,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** తిరువూరు మండలం చౌటపల్లి గ్రామంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు యర్రమల రామచంద్రారెడ్డిని పదవి విరమణ సందర్భంగా ఘనంగా సన్మానం చేసిన తిరువూరు కాంగ్రెస్ పార్టీ చెందిన ప్రముఖులు. పార్టీలకతీతంగా అందరిని కలుపుకునే గుణం, మృదుస్వభావి, నిజాయితీగా తిరువూరు జడ్పిటిసి హోదాలో ప్రజలకు సేవ అందించి , ప్రజా సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని అందరి మన్ననలు పొందటం జరిగింది.. ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మీదాసు, పర్వతనేని జగన్, వైసిపి నాయకులు కరీం మరియు గ్రామ పార్టీ నాయకులు వివిధ హోదాల నాయకులు పాల్గొనడం జరిగింది

# అక్రమాలను చూసీ చూడనట్లు వ్యవహరించి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దు..

● అధికారులకు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ హితవు





**అవనిగడ్డ,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** అక్రమాలను చూసీ చూడనట్లు వ్యవహరించి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అధికారులకు హితవు పలికారు. బుధవారం అవనిగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గంలోని అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా అరికట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పదేపదే చెబుతుంటే, అధికారులు పట్టించుకోకపోవడం సరికాదన్నారు. సీఎం, డిప్యూటీ మార్గదర్శకాలను తాను ప్రతి సమావేశంలోను పదేపదే అధికారుల దృష్టికి తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఈ తరహా అక్రమాలను ఎట్టి పరిస్థితుల్లోను ప్రోత్సహించేది లేదని స్పష్టం చేశారు. నాగాయలంకలో రేషన్ బియ్యం ఎవరో పట్టించే వరకూ పట్టుకోలేని పరిస్థితిలో ఉండకూడదని అసహనం వ్యక్తం చేశారు. ఈ తరహా ఘటనలతో ప్రభుత్వానికి ఎంత చెడ్డపేరు వస్తుందో ఆలోచించాలన్నారు. నియోజకవర్గంలో పనితీరుపై ముఖ్యమంత్రి సర్వేలు చేయిస్తూ ర్యాంకులు ఇస్తున్నప్పుడు మనం ఎంత జాగ్రత్తగా వ్యవహరించాలో ఆలోచించాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా జరిగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కంటే, అవినీతి, అక్రమాలు ర్యాంకులపై ప్రభావం చూపిస్తాయన్నారు. పేదలకు ఇచ్చే రేషన్ బియ్యం అక్రమ మార్గం పట్టకుండా శ్రద్ధ చూపాలని ప్రభుత్వం స్పష్టంగా చెబుతున్నా, క్షేత్ర స్థాయిలో రెవిన్యూ, పోలీస్ అధికారులు బాధ్యతగా పనిచేసి అక్రమ రవాణా అరికట్టాలని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే ఇలాంటి నిర్లక్ష్య వైఖరి కొనసాగించ వద్దని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల బాధ్యతలు చేపట్టిన మండల ప్రత్యేక అధికారులు పారదర్శకంగా, అవినీతి రహితంగా పరిపాలన చేయాలన్నారు. గ్రామాల్లో సురక్షిత త్రాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అసంపూర్తి భవనాలు పూర్తి చేసి ప్రారంభాలకు సిద్ధం చేయాలని సూచించారు. అందుబాటులో ఉన్న నిధులతో గ్రామ సచివాలయ భవనాలు, రక్షిత మంచినీటి పథకాలకు అవసరమైన పనులు, ప్రభుత్వం మంజూరు చేసిన జల జీవన్ మిషన్ నిధులతో త్రాగునీటి సౌకర్యాల కల్పనపై దృష్టి సారించాలని సూచించారు. గతంలో అవనిగడ్డ నియోజకవర్గానికి రాష్ట్ర స్థాయిలో 11వ ర్యాంక్, జిల్లాలో మొదటి ర్యాంక్ వచ్చిందని, అధికార యంత్రాంగం అందుకు అనుగుణంగా పని చేయాలని సూచించారు. సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపిడిఓ లు ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భక్తి వాతావరణంలో విజయ డైరీ చైర్మన్ జన్మదిన వేడుకలు





**హనుమాన్ జంక్షన్,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** విజయ డైరీ చైర్మన్ దాసరి వెంకట బాలవర్ధన్ రావు జన్మదినం సందర్భంగా హనుమాన్ జంక్షన్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బాలవర్ధన్ రావు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ అభిమానులు, విజయ డైరీ సిబ్బంది, వివిధ గ్రామాల పాలకేంద్రాల అధ్యక్షులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన అభిమానులు బాలవర్ధన్ రావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. విజయ డైరీ అభివృద్ధితో పాటు పాడి రైతుల సంక్షేమానికి ఆయన చేస్తున్న కృషిని పలువురు కొనియాడారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, పరస్పరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్, కడగల శ్రీనివాసరావు, అల్లంశెట్టి శ్రీనివాసరావు, లింగం శ్రీధర్, యార్లగడ్డ సత్యనారాయణ, వడ్లమూడి ఆంజనేయులు, వేగిరెడ్డి పాపారావు, దన్నే దుర్గారావు, గరికపాటి ఉమా, చింతల శివ, అప్పారావు, ముత్యాల సువర్ణ, రాజు రామచంద్రరావు, బోను ఉదయ్ తదితరులు పాల్గొన్నారు. విజయ డైరీ సిబ్బంది, పాలకేంద్రాల అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై బాలవర్ధన్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నాగాయలంక లో రేషన్ బియ్యం అక్రమ రవాణా గుట్టురట్టు చేసిన వైసీపీ నేత బడే గౌతమ్





**నాగాయలంక/అవనిగడ్డ,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** గుట్టుచప్పుడు కాకుండా నాగాయలంకలో కొనసాగుతున్న రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారాన్ని వైఎస్సార్‌సీపీ నాయకుడు బడే గౌతమ్ తన టీమ్‌తో కలిసి బట్టబయలు చేశారు. చట్టానికి దొరకకుండా రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న మాఫియా గుట్టును అర్ధరాత్రి వేళ గౌతమ్ చాకచక్యంగా రట్టు చేశారు. ?తనకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు నాగాయలంకలోని బిఎస్సార్ సీ ఫుడ్స్ సమీపంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం వాహనాన్ని గౌతమ్ తన టీమ్‌తో కలిసి వెంటాడి పట్టుకున్నారు. వెంటనే సదరు సమాచారాన్ని అవనిగడ్డ డీఎస్పీకి తెలుపగా వారు తక్షణమే స్పందించారు. డీఎస్పీ ఆదేశాల మేరకు తమ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్న నాగాయలంక ఎస్ఐ, అక్రమ రేషన్ బియ్యంతో ఉన్న వాహనాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సత్వరమే స్పందించి చర్యలు తీసుకున్న అవనిగడ్డ డీఎస్పీకి, నాగాయలంక ఎస్ఐకి ఈ సందర్భంగా గౌతమ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**వెనుకున్న సూత్రధారిని అరెస్ట్ చేయాలి..**

ఈ సందర్భంగా గౌతమ్ మాట్లాడుతూ... మండలంలో పేదల బియ్యాన్ని పందికొక్కుల్లా దోచుకుతింటున్న రేషన్ మాఫియాకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అక్రమ రవాణా వెనుక ఎంతటి వారున్నా ఉపేక్షించ కుండా, రక్షక భట వ్యవస్థ నిష్పక్షపాతంగా విచారణ జరిపాలని డిమాండ్ చేశారు. దీనికి కారణమైన అసలు సూత్రధారిని గుర్తించి, అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించినప్పుడే నాగాయలంకలో రేషన్ అక్రమా లకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని గౌతమ్ తేల్చి చెప్పారు.

# కంటి చూపుపై శ్రద్ధ.. రేమల్లెలో వైద్య శిబిరం



**హనుమాన్ జంక్షన్,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** శంకర నేత్ర చికిత్సాలయం, లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ (అశోక్ లేలాండ్) ఆధ్వర్యంలో రేమల్లె గ్రామంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్యుల సూచనలు అందించారు. కంటి సమస్యలు ఉన్నవారికి కళ్లజోళ్లు అందించడంతో పాటు, తదుపరి చికిత్సలు, శస్త్రచికిత్సలు అవసరమైన వారికి వైద్య సహాయం అందించేలా ఏర్పాట్లు చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని నిర్వాహకులు తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ శ్రావణి (ఎంబీబీఎస్), ప్రొఫెసర్ వినీల్, ఎల్.అశోక్ కుమార్, గ్రామ టీడీపీ అధ్యక్షుడు కొల్లూరు చంద్రకాంత్, నాయకులు కలపాల రాధాకృష్ణ, యనమదల సుధాకర్‌రావు, గుడివాడ విజయానంద్, తిరువీధుల మరియదాసు, చల్లగుల్ల పాండురంగారావు, యనమదల రామబ్రహ్మయ్య, బెజవాడ శివనాగ ప్రసాద్, హైస్కూల్ ఉపాధ్యాయులు, గ్రామస్థులు, వైద్య బృందం పాల్గొన్నారు.

## సోమన్నకు షోలాపూర్ లో సన్మానం





**కర్నూలు, అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** నందవరం మండల పరిధిలోని జడ్పీహెచ్ స్కూల్ నాగలదిన్నెలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న బాలబంధు గద్వాల సోమన్నను ప్రముఖ సంయుక్త మరాఠి మరియు తెలుగు రచయిత, అనువాదకులు, నాటకర్త డా.లక్ష్మీనారాయణ బొల్లి వారి స్మృతి సాహిత్య మహోత్సవం సందర్భంగా విచ్చేసిన మరాఠి మరియు తెలుగు కవులు, కళాకారులు,పుర ప్రముఖుల సమక్షంలో వారి బాలసాహిత్య విశేష కృషికి గానూ ఘనంగా సన్మానించారు. అనంతరం సోమన్న చెంగల్వ పుదండ మరియు పున్నమి వెన్నెల రెండు పుస్తకా విష్కరణలు చేశారు.షోలాపూర్ లో సత్కారం పొందిన సోమన్నను తోటి ఉపాధ్యాయులు,శ్రేయోభిలాషులు, సాహితీ మిత్రులు అభినందించారు.

## నరేంద్ర మోదీ కి మద్దతుగా "సేవా జ్యోతి యాత్ర"ప్రారంభించిన కృష్ణప్రసాద్



**పెడన,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** పెడన మండలం నందమూరు గ్రామం నుండి పెడన తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి మద్దతుగా "సేవా జ్యోతి యాత్ర" ను శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ బుధవారం ప్రారంభించారు. కృష్ణ ప్రసాద్ కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. అదేవిధంగా రాష్ట్రానికి పెట్టుబడులు, అభివృద్ధి అవకాశాలు రావడంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు మరువలేనివని, రాష్ట్ర అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నరేంద్ర మోదీ కి హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అర్జా నగేష్ మన్నే శ్రీనివాసరావు బొర్రా కాశీ మురాల ఫణి పరసా కామేశ్వరావు పరసా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విలేకరుల భద్రతకు రూ.15 లక్షల ప్రమాద బీమా

● 23 మంది సభ్యులకు బీమా చేయించిన కోశాధికారి తవ్వా మురళీధర్



**ఆగిరిపల్లి, అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** విలేకరుల భద్రత, కుటుంబ సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ శ్రీ శోభనాచల ప్రెస్ క్లబ్ ఆఫ్ ఆగిరిపల్లి యూనియన్ కీలక నిర్ణయం తీసుకుంది. యూనియన్‌లోని 23 మంది సభ్యులకు ఒక్కొక్కరికి రూ. 15 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించింది. బుధవారం పోస్టల్ ప్రమాద బీమా ప్రక్రియను పూర్తి చేశారు. విధి నిర్వహణలో నిత్యం ప్రయాణించే విలేకరులకు అనుకోని ప్రమాదాల సమయంలో ఈ బీమా కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తుందని సభ్యులు తెలిపారు. యూనియన్ కోశాధికారి తవ్వా మురళీధర్ స్వయంగా చొరవ తీసుకుని సభ్యులందరికీ బీమా చేయించినందుకు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నంజం రామకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులోనూ విలేకరుల సంక్షేమానికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

## లంకలకలవగుంట లో అంగన్వాడీ ఉత్సవం సందర్భంగా టీచర్స్ కు సన్మానం





**పెడన,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** గత నెల 25వ తేదీ నుంచి జరుగుతున్న అంగన్వాడి ఉత్సవాలు బుధవారంతో ముగిశాయి.ఇందులో భాగంగా పలు కేంద్రాలలో అంగన్వాడి ఉత్సవాన్ని నిర్వహించారు. పెడన మండలంలోని లంకలకలవగుంట గాయంపాడు గ్రామాల్లో అంగన్వాడీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐసిడిఎస్) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పిట్ల కల్పవల్లి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీల ద్వారా అమలు జరుగుతున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలను ఆయాలను సత్కరించారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్ నాగలక్ష్మి నాగరత్నం మహాలక్ష్మి సుందరమ్మ హెల్పర్ రవళి తదితరులు పాల్గొన్నారు. పోషకాహారానికి సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు.

## సతీష్‌కుమార్‌కు రాష్ట్ర స్వచ్ఛ అవార్డు.. బ్యాంక్ ఆఫ్ ఇండియా సత్కారం



**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ అవార్డును అందుకున్న లెదర్ ఫ్యాక్టరీ అధినేత, ప్రముఖ పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్ కుమార్ను బ్యాంక్ ఆఫ్ ఇండియా బాపులపాడు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ అవార్డును సతీష్ కుమార్‌కు అందించడం పట్ల బ్యాంక్ ఆఫ్ ఇండియా బీఎస్ఏ వేగిరెడ్డి బాలాజీ, మందపాటి శంకర్ తదితరులు అభినందనలు తెలిపారు. సామాజిక బాధ్యతతో పాటు పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న సతీష్ కుమార్‌కు ఈ అవార్డు దక్కడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్యాంకు ప్రతినిధులు, సతీష్ కుమార్ అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజల హక్కులకు ఆర్‌టీఐ చట్టం అస్త్రం

ఆగిరిపల్లిలో సమాచార హక్కు వారోత్సవాలు



**ఆగిరిపల్లి,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** సమాచార హక్కు చట్టం--2005పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆగిరిపల్లి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో వారోత్సవాలు నిర్వహించారు. డీఆర్‌డీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ దయాల రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ గనుపల్లి పవన్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు ఆర్‌టీఐ చట్టం కీలకమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు బడుగు, బలహీన వర్గాలకు ఈ చట్టం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటీర్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యంకి సురేష్‌బాబు మాట్లాడుతూ ప్రజలు పాలనలో భాగస్వాములు కావడానికి ఆర్‌టీఐ దోహదపడుతుందన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ లాల్ సాహెబ్ మాట్లాడుతూ పౌరులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆర్‌టీఐతో పాటు భారతీయ న్యాయ సంహిత, రాజ్యాంగం, వినియోగదారుల రక్షణ, మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో ఖాజావల్లి, మండల సమాఖ్య కార్యదర్శి షేక్ సయ్యద్ బషీర్, సంస్థ మండల చైర్మన్ పలగాని పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# వన్‌టౌన్‌లో చెరగని ముద్ర వేసిన సీఐ కరుణాకర్

**శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతమైన సేవలు..**
**అన్ని వర్గాల ప్రజల మన్ననలు**
**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం: వన్‌టౌన్ సీఐగా కరుణాకర్ అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో విశేష సేవలు అందించారని జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. బదిలీపై వెళ్తున్న కరుణాకర్‌ను బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శాలువాతో ఘనంగా సన్మానించారు.నాలుగేళ్లపాటు సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా శాంతిభద్రతలను కాపాడారని కొనియాడారు. ఎన్నికలు, పండుగలు, ఉత్సవాల సమయంలో సంయమనంతో వ్యవహరించి ప్రజలతో పాటు ఉన్నతాధికారుల మన్ననలు పొందారని తెలిపారు.కరుణాకర్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, బంటు నరేందర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి

**గాంధీ ఆసుపత్రి మార్చురీకి మృతదేహం తరలింపు**



**జగద్గిరిగుట్ట, అక్టోబర్ 7, (వార్తాప్రభ)** : జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని అంజయ్య నగర్ సమీపంలో సుమారు 50 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పెట్రోలింగ్ విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.
**రోడ్డుపై అచేతనంగా పడి ఉన్న వ్యక్తి** జగద్గిరిగుట్ట పరిధిలోని కళ్లు కంపౌండ్ వద్ద ఒక వ్యక్తి రోడ్డుపై పడి ఉన్నట్లు డయల్–100 ద్వారా పోలీసులకు సమాచారం అందింది. పెట్రోలింగ్ డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ కే. పాండురంగాచారి, హోంగార్డు రవీందర్‌తో కలిసి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే అక్కడికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది ఆ వ్యక్తిని పరీక్షించి, మరణించినట్లు నిర్ధారించారు. స్థానికులను విచారించగా, మృతుడు గత ఐదేళ్లుగా జగద్గిరిగుట్ట బస్టాప్ పరిసరాల్లో భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిసింది. సరైన ఆహారం లేకపోవడం, తీవ్ర అనారోగ్య సమస్యల కారణంగానే అతను మృతి చెంది ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. మృతుడు సుమారు 50 ఏళ్ల వయస్సు కలిగి, నలుపు––తెలుపు రంగు జుట్టు, తెల్లటి చొక్కా, క్రీమ్ రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం, గుర్తింపు నిమిత్తం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కానిస్టేబుల్ పాండురంగాచారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగద్గిరిగుట్ట పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతుడి పూర్తి వివరాలను గుర్తించే పనిలో పడ్డారు.

# హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ జోయల్ చంద్ర కుమార్

**హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తామని వెల్లడి**




**హైదరాబాద్, అక్టోబర్ 7, (వార్తాప్రభ) :** హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ జోయల్ చంద్ర కుమార్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని సంస్థ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు, జాతీయ చైర్మన్ మహమ్మద్ తక్దీర్ అలీ నూతన రాష్ట్ర కమిటీని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జోయల్ చంద్ర కుమార్ మాట్లాడారు. సమాజంలో చాలామంది సామాన్య ప్రజలకు తమ ప్రాథమిక హక్కులపై కనీస అవగాహన లేకపోవడంతో సమస్యలు ఎదురైనప్పుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య వచ్చినప్పుడు ఎవరిని సంప్రదించాలి, న్యాయం ఎలా పొందాలో తెలియని వారికి సంస్థ అండగా నిలుస్తుందని తెలిపారు. బాధితులకు న్యాయపరమైన సలహాలు, మార్గదర్శకత్వం అందిస్తూ సంస్థను గ్రామ స్థాయి వరకు విస్తరిస్తామని స్పష్టం చేశారు. అనంతరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కొమ్ము ఓదెలు నూతన అధ్యక్షుడిని శాలువాతో ఘనంగా సత్కరించి, జిల్లాలో చేపట్టిన సేవా కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ నేషనల్ జనరల్ సెక్రెటరీ సన, నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రమ్యశ్రీ, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ గడ్డం సత్యనారాయణ, మీడియా సెక్రెటరీ బోయిని ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ గీట్ల మధుతో పాటు వివిధ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సేవే లక్ష్యంగా.. సేవా జ్యోతి

**-బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎంపీ నగేష్ ,ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**ఆదిలాబాద్ అక్టోబర్ 07 (వార్తాప్రభ) :**.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా,ప్రధానమంత్రిగా ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఆదిలాబాద్‌లో 'సేవా జ్యోతి'కార్యక్రమాన్ని నిర్వహించారు.

# వర్షపు నీటి సమస్య పరిష్కారానికి బాక్స్ నాలా నిర్మాణం

**కాలనీలలో క్షేత్రస్థాయి పరిశీలన జరిపిన**
**జోనల్ కమిషనర్ పినేష్ కుమార్**





**జీడిమెట్ల, అక్టోబర్ 7, (వార్తాప్రభ)** : కాలనీలలో నెలకొన్న ముంపు, వర్షపు నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు అధికారులు వేగంగా స్పందించారు. వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా బాక్స్ నాలా నిర్మించాలని కోరుతూ ఇటీవల కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు డిప్యూటీ కమిషనర్ డి. శంకర్ సింగ్‌కు సమర్పించిన వినతిపత్రంపై అధికారులు క్షేత్రస్థాయి చర్యలు ప్రారంభించారు.
**కాలనీలలో పర్యటించి పరిశీలించిన అధికారులు** వినతిపై సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ పినేష్ కుమార్, డిప్యూటీ కమిషనర్ డి. శంకర్ సింగ్‌తో కలిసి ఉదయం శ్రీ దుర్గయ్య ఎస్టేట్ కమ్యూనిటీ హాల్‌కు చేరుకున్నారు. అనంతరం హెచ్‌ఏఎల్ రాఘవేంద్ర కాలనీ, ఏరోనాటికల్ ఎన్‌క్లేవ్, శ్రీ దుర్గా ఎస్టేట్, శ్రీ రాఘవేంద్ర కాలనీ తదితర పరిసర ప్రాంతాలలో స్వయంగా పర్యటించారు. వానాకాలంలో వర్షపు నీరు నిలిచిపోయే ప్రాంతాలను, నీటి ప్రవాహ మార్గాలను ప్రత్యక్షంగా పరిశీలించి సమస్య తీవ్రతను తెలుసుకున్నారు. వర్షపు నీటి ముంపునకు శాశ్వత పరిష్కారంగా బాక్స్ నాలా నిర్మాణానికి సంబంధించి తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నిధుల మంజూరుకు చర్యలు చేపట్టి, పనులను త్వరితగతిన ప్రారంభించేలా చూస్తామని కాలనీవాసులకు అధికారులు భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో శ్రీ దుర్గయ్య ఎస్టేట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మధుసూదన్ రావు, హెచ్‌ఏఎల్ రాఘవేంద్ర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కుంట సిద్దిరాములు, ప్రధాన కార్యదర్శి తోకల నగేష్ రెడ్డి, ఏరోనాటికల్ ఎన్‌క్లేవ్ అసోసియేషన్ అధ్యక్షుడు కీర్తి కనకయ్య, శ్రీ రాఘవేంద్ర కాలనీ అధ్యక్షుడు నారాయణ, ప్రతినిధులు సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'సేవా జ్యోతి కలశ యాత్ర'






**మల్కాజిగిరి :అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా అల్వాల్‌లోని శోభా గార్డెన్స్‌లో 'సేవా జ్యోతి కలశ యాత్ర' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినాయక్‌నగర్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. ఆమెతో బాటు కాకతీయగా డివిజన్ అధ్యక్షులు, జగదీష్ చారి, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, స్థానికులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి తరలివెళ్లారు. కార్యక్రమానికి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకటరెడ్డి, ప్రముఖ హాకీ క్రీడాకారుడు ఎన్. ముకేష్ కుమార్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానాన్ని గుర్తుచేశారు. దేశ సేవకు మోదీ అంకిత భావంతో పనిచేస్తున్నారని, ప్రజా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు.మేడ్చల్––మల్కాజ్‌గిరి అర్బన్ జిల్లా అధ్యక్షుడు డి. గిరివర్ధన్ కూడా కార్యక్రమంలో మాట్లాడారు. ప్రజా సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సేవా భావాన్ని ప్రజల్లో మరింతగా విస్తరించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన సేవా జ్యోతి కలశ యాత్రలో మంగేష్, సాయి సురేష్, సంతోష్ పరమేష్, శివ గౌడ్, జ్యోతిర్మయి, అనసూయ, సుమలత, శ్రీదేవి, స్వర్ణ, భారతి, లక్ష్మి, వెంకటేష్ నేత, గురవయ్య, శంకర్, పంజా శ్రీనివాస్, శ్రీధర్, రాజేష్, కార్యకర్తలు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ప్రధాని మోడీ

**-రాజ్యసభ సభ్యులు డా. కే . లక్ష్మణ్.**





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 7 (వార్తాప్రభ):**చందానగర్ క్రిస్టల్ గార్డెన్స్‌లో బీజేపీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆధ్వర్యంలో 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా 'వికసిత్ భారత్ సంకల్ప సభ', 'సేవా జ్యోతి యాత్ర' నిర్వహించారు. రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్,జిల్లా ఇన్‌చార్జి ఆలె భాస్కర్ పాల్గొన్నారు.సభ అనంతరం క్రిస్టల్ గార్డెన్స్ నుంచి చందానగర్ స్వాగత్ హోటల్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా డా. కె. లక్ష్మణ్ మాట్లాడుతూ మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితంలో దేశ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. మౌలిక వసతులు, తయారీ, డిజిటల్ రంగం, విద్య, వైద్యంలో దేశం గణనీయమైన పురోగతి సాధించిందన్నారు.అనంతరం రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ జన్‌ధన్, ఉజ్వల,జల్‌జీవన్, పీఎం ఆవాస్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలతో పేదలకు ప్రయోజనం కలుగుతోందన్నారు.2047 నాటికి భారత్‌ను వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, వివిధ మోర్చాల పదాధికారులు, డివిజన్ అధ్యక్షులు, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నీటి సమస్య, డ్రైనేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించండి

**-సమీక్ష సమావేశంలో అధికారులను ఆదేశించిన**
**ఎమ్మెల్యే గాంధీ,**
**సమావేశంలో పలు సమస్యలను ఎమ్మెల్యే,**
**అధికారుల దృష్టికి తీసుకువచ్చిన మాజీ కార్పొరేటర్**
**రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,అక్టోబరు 7 (వార్తాప్రభ):**మియాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ అధికారులతో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సమీక్ష నిర్వహించారు.మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ పాల్గొని పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.రాజీవ్‌గృహకల్ప, పాపిరెడ్డికాలనీ,గోపీనగర్, నెహ్రూనగర్, తారానగర్ తదితర ప్రాంతాల్లో తక్కువ ఒత్తిడితో నీటి సరఫరా అవుతోందని తెలిపారు.కొత్త మంచినీటి, యూజీడీ పైపులైన్లు వేయడంతోపాటు పెండింగ్ మ్యాన్‌హోల్ పనులు పూర్తి చేయాలని కోరారు.అవసరమైన చోట బూస్టర్లు ఏర్పాటు చేసి, నీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ జీఎం కృష్ణ, డీజీఎంలు, మేనేజర్లు, నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్ల భర్తీ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి..

**నిర్మల్ , అక్టోబర్ 07** : నిర్మల్ జిల్లాలో 89 అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియను ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో అంగన్వాడీ టీచర్ల పోస్టుల భర్తీ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల వారీగా అందిన దరఖాస్తుల వివరాలు, అర్హతల పరిశీలన, ధ్రువీకరణ పత్రాల వెరిఫికేషన్ తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడీ టీచర్ల భర్తీ ప్రక్రియలో అర్హత కలిగిన అభ్యర్థులకు న్యాయం జరిగేలా నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, ప్రతి దశను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.

# వార్తా ప్రభ

# హైదరాబాద్

**మారుతి నగర్‌లో నరకం చూపిస్తున్న చెత్తాచెదారం..**
**అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు.**



**జవహర్ నగర్, అక్టోబర్ 7(వార్తా ప్రభ):**జవహర్‌నగర్ చంద్రపురి కాలనీ–2 మారుతి నగర్ ప్రాంతంలో పేరుకుపోయిన చెత్తాచెదారం కారణంగా స్థానికులు తీవ్రమైన దుర్వాసనను ఎదుర్కొంటూ అనారోగ్యం పాలవుతున్నారు. ఎన్నిసార్లు కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేదని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెత్త దిబ్బల వల్ల విచ్చలవిడిగా తిరుగుతున్న వీధికుక్కల బెడదతో పిల్లలు బయటికి రావాలన్నా భయపడే పరిస్థితి నెలకొంది. ఈ సమస్యపై బూడిద వెంకటేష్ మాట్లాడుతూ తక్షణమే చెత్తను తొలగించాలని డిమాండ్ చేశారు. కాలనీ వాసి శ్రీ విద్యా మాట్లాడుతూ దుర్వాసనతో అనారోగ్యం పాలవుతున్నామని, పిల్లలు బయటికి రావడానికి కుక్కల భయంతో వణికిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంజుల, హేమవతి, చంద్రకళ, మీనాక్షీఅమ్మ, సరస్వతి, శంకరమ్మ, సురేష్, రామచందర్ తదితరులు పాల్గొని అధికారుల తీరుపై మండిపడ్డారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి చెత్తను తొలగించి కాలనీ ప్రజలను కాపాడాలని వారు కోరుతున్నారు.

# మహిళా భద్రతకు 'ఐసీసీ' కవచం!

**వేధింపులపై నిర్భయంగా ఫిర్యాదు చేయండి..**
**పీఓఎస్హెచ్ చట్టంపై అవగాహన తప్పనిసరి: ఎస్పీ రోహిత్ రాజు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది భద్రతకు పటిష్ట వ్యవస్థ ఉందని ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తెలిపారు. జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో మహిళా పోలీసు సిబ్బందికి ఐసీసీ, పీఓఎస్హెచ్ చట్టం––2013పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలు, లైంగిక వేధింపులపై మహిళా సిబ్బంది నిర్భయంగా ఐసీసీని ఆశ్రయించాలని సూచించారు. మహిళా ఉద్యోగుల గౌరవం, హక్కులు, భద్రతకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.మహిళా సిబ్బంది ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలోనూ ముందుండాలని, నాట్‌గ్రిడ్, గాండీవ, సహాయోగ్ తదితర వెబ్ అప్లికేషన్లను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పీ మల్లయ్య స్వామి, కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్య నాయక్, సీఐ శ్రీలక్ష్మి, సీఐ రాము, ఎస్బీ ఇన్స్పెక్టర్ ఇ.శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఇంచార్జ్ ఎస్సై శ్రీనివాస్, షీటీమ్ ఎస్సై రమాదేవి, మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్న కంజర్లలో బతుకమ్మ నిమజ్జనంకు ఘాట్ ఏర్పాట్లు

**కౌన్సిలర్ మల్లేపల్లి శ్రీనివాస్**



**పఠాన్ చెరు, అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని చిన్న కంచర్ల గ్రామంలో తెలంగాణలో జరిగే సద్దుల బతుకమ్మ, పండుగ సందర్భంగా కంచర్ల లోని కోపు చెరువు వద్ద ఘాట్ (మెట్లు ) పనులు ఇంద్రేశం మున్సిపాలిటీ చిన్న కంచర్ల, 1వ వార్డు కౌన్సిలర్ మల్లెపల్లి శ్రీనివాస్,18వ వార్డు కౌన్సిలర్ భూపాల్ గౌడ్, పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ మల్లేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. త్వరలో జరగబోయే తెలంగాణ ప్రతీకగా నిలిచే పండుగ బతుకమ్మ పండుగ, సద్దుల బతుకమ్మ చిన్న కంజర్లలో జరిగే పండుగకు మహిళలకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చెరువు దగ్గర, లైట్లు మరియు మెట్లు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దిల్ ఆర్ కృష్ణ, రామచంద్రారెడ్డి, నాగభూషణం, మున్సిపాలిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీ-సర్వే పకడ్బందీగా పూర్తి చేయాలి..

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్, అక్టోబర్ 07 (వార్తా ప్రభ ప్రతినిధి):** లక్ష్మణచందా మండలం న్యూ కంజర్, చామన్‌పల్లి గ్రామాల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా బుధవారం పర్యటించి భూ సమస్యలు, రీ–సర్వే పనుల పురోగతిని పరిశీలించారు. ముందుగా న్యూ కంజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో అధికారులు, గ్రామస్తులతో కలెక్టర్ సమావేశమయ్యారు.

# సంపాదకీయం

## రాహుల్ గాంధీ రైట్ ట్రాక్ లోకి వచ్చారా ?

ఎలాంటి రాహుల్...ఇపుడు ఎలా కనిపిస్తున్నారు. ఇది కదా జనాల్లో అతి పెద్ద చర్చ. ఒకనాడు పప్పు అని తెగ ట్రోల్స్ చేశారు. ఇపుడు నిప్పుగా మారి చెరిగేస్తున్న తీరుని చూస్తున్న వారు అంతా అవాక్కు అవుతున్నారు. చెలరేగిపోతున్న దూకుడు చూసి షాక్ తింటున్నారు. గాంధీల వంశం అంటే నాయకత్వానికి పెట్టింది పేరు. అలాంటి చోట పప్పు ట్యాగ్ ఎలా సూట్ అవుతుంది. ఎందుకో రాహుల్ గాంధీ రాజకీయాల మీద సరిగ్గా ఫోకస్ పెట్టకపోవడం వల్లనే అలాంటి ట్రోల్స్ చేయడానికి ప్రత్యర్ధులకు చాన్స్ వచ్చింది కానీ రాహుల్ గాంధీ లోపల అసలైన మెటీరియల్ అలాగే ఉంది. ఎంతైనా ఆయన ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ మనవడు కదా. దేశ తొలి ప్రధాని పండిట్ నెహ్రూకి ముని మనవడు కదా. ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్న రాజీవ్ గాంధీకి సిసలైన వారసుడు కదా. అందుకే రాహుల్ గాంధీలోని రాటుతేలిన రాజకీయాన్ని కాలం ముసుగు తీసి చూపిస్తూంటే ప్రత్యర్ధులకు నమ్మబుద్ధి కాక దిమ్మ తిరుగుతోంది. ఎవరైనా ధీటుగా సరిసాటిగా ఎదగాలంటే కాల పరీక్షలను తట్టుకుని నిలవాలి. రాహుల్ గాంధీ విషయంలో ఇపుడు అదే జరుగుతోంది. ఆయన రెండు దశాబ్దాలకు పైగా సాగిన రాజకీయ జీవితంలో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ఈ స్టేజికి చేరుకున్నారు. తనలోని మాస్ అవతార్ ని ఆయనకు చూపించే చాన్స్ కాలమే ఇచ్చింది. దానితో పాటు ప్రత్యర్ధులు కూడా ఇచ్చారు. రాహుల్ ని టార్గెట్ చేసి కార్నర్ చేసి సాగించిన కర్కశ రాజకీయమే ఆయనకు కఠినమైన గుణపాఠాలను నేర్పించింది. వాటి నుంచి నేర్చుకుంటూ రాహుల్ ఈ రోజు అత్యంత బలమైన కూటమి ఎన్డీయేని ఢీ కొట్టేందుకు అంతెత్తున తాను నిలిచి జనానికి కనిపిస్తున్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన నిరసన ర్యాలీలో బారికేళ్ళను దాటుకుని వాటి మీదనే నిలబడి ధీమాగా కనిపించిన రాహుల్ గాంధీని ఈ దేశంలో ప్రతిపక్ష నాయకత్వానికి ఒక శక్తివంతమైన చిహ్నంగా చూడాల్సి ఉంటుంది. వెన్ను చూపి పరుగు తీయడం ఎప్పుడూ నాయకత్వ లక్షణం కాదు, నిలబడి కలబడితేనే అది రాణిస్తుంది. జనాల నీరాజనాలను అందుకుంటుంది. రాహుల్ గాంధీ రాజ ప్రసాదాల నుంచి దిగి వచ్చిన మొదట్లో పప్పు అని అంటే అని ఉండొచ్చు. కానీ సగటు మనిషిగా మారి పాదయాత్ర చేసిన చోట, తాను కొలిచిన నేల సమస్తం ఆయనకు అందించిన అవగాహనతో సమగ్రమైన రూపంగా మారిన వేళ ఆయన ఈ దేశానికి ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా అవతరించారు. ఇపుడు మరింత దూకుడు చేస్తూ సాగిస్తున్న పోరాటం కొత్త అంకానికి శ్రీకారం చుడుతోంది. గత రెండేళ్లకు పైగా పాలక పక్షం తీరు మీద అలుపెరగని తీరులో రాహుల్ సాగిస్తున్న పోరాటాన్ని చూస్తున్న వారు అంతా అంటున్న ఒకే మాట రాహుల్ రైట్ ట్రాక్ లోకి వచ్చారు అని. ముల్లుని ముల్లుతోనే కోయాలి. రాజకీయాన్ని రాజకీయంతోనే చెక్ పెట్టాలి. ఈ సూత్రం తెలియడానికి రాహుల్ కి ఎక్కువ సమయం పట్టిందేమో తెలియదు కానీ ఇపుడు మాత్రం ఆయనకు ఒడుపూ విడుపూ అన్నీ అర్ధమైపోయాయి. తాను కార్నర్ కావడం కాదు, ఎక్కడ గురి చూసి కొడితే అధికార పక్షం కకా వికలై విలవిలలాడుతుందే నేర్చిన నేర్పరిగా రాహుల్ గాంధీ కరెక్ట్ గానే టార్గెట్ చేస్తున్నారు. అందులో సక్సెస్ కూడా అవుతున్నారు. రాజకీయాల్లో ఎపుడూ శూన్యత ఉండదు, అవకాశాలు ఎన్నో ఉంటాయి. వాటిని వెతుక్కుంటారు నాయకులు. ఇపుడు రాహుల్ గాంధీ చేస్తున్నది అదే. తన పోరాటాన్ని ఏ బారికేడ్లూ నిలువరించలేవు అంటూ వాటిని ఛేదించుకుని నిలువెత్తుగా నిలబడిన రాహుల్ గాంధీలోని డేరింగ్ డైనమిక్ లీడర్ షిప్ ని ఇపుడు దేశమంతా చూస్తోంది. మూడు దఫాలుగా అధికారంలో ఉంటూ యాంటీ ఇంకెంబెన్సీని మూటకట్టుకుంటూ ఆ బరువుతో తానే తగ్గిపోతూ పడుతూ లేస్తూ సాగుతున్న ఎన్డీయే ప్రస్థానానికి సరైన సమయంలో చెక్ పెట్టడానికి ఒక పవర్ ఫుల్ ఆల్టర్నేషన్ గా రాహుల్ గాంధీ ఎమర్జ్ అవుతున్నారు అన్నది అయితే రాజకీయ విశ్లేషణగా ఉంది. రాహుల్ తగ్గకు ఎక్కడా ఆగకు, ఇదే దూకుడుతో ముందుకు సాగాల్సిందే అంటూ జనాల నుంచి వినవస్తున్న నినాదాలు ఆయనలో కొత్త జోష్ నే కలిగిస్తున్నాయి. అందుకే రాహుల్ ఇపుడు ఎక్కడా తగ్గేది లేదంటున్నారు. ఇది అంతం కాదు ఆరంభం అంటూ సాగుతున్న ఆయన జోరుని చూసిన ప్రత్యర్ధులు అయితే గుర్రం ఎగరాగలదు అన్న పాత ముతక సామెతను గుర్తు చేసుకోవాల్సి వస్తోంది.

## సమాచార శాఖ మంత్రి సారథి కి ధన్యవాదాలు, అభినందనలు తెలిపిన ఏపీజెఫ్

**ఇళ్ల స్థలాలు, పెన్షన్ సౌకర్యం, వెల్ఫేర్ ఫండ్, తదితర జర్నలిస్ట్ సమస్యలు పరిష్కరించండి**

**ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పి రాజేష్ మహా టీవీ అనిల్ విజ్ఞప్తి**



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 7: (వార్త ప్రభ ప్రతినిధి)**గత ప్రభుత్వా హయంలో నిర్లక్ష్యానికి గురి అయిన జర్నలిస్టుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్న రాష్ట్ర సమాచార పౌర సంబంధాల మరియు హౌసింగ్ శాఖ మాత్యులు కోలుసు పార్ధ సారధి కి ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు పి.రాజేష్ బృందం ధన్యవాదాలు తెలిపింది. అదే విధంగా మీడియా అక్రెడిటేషన్ పారదర్శకంగా రికార్డు సృష్టించినందుకు జాతీయస్థాయిలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖకు "స్కోచ్ సిల్వర్"ప్రతిష్టాత్మక అవార్డు లభించినందుకు మంత్రి కొలుసు పార్థసారథి మరియు డైరెక్టర్ విశ్వనాధులను ఏపీజేఎఫ్ అభినందించింది. ఈ సందర్భంగా ఏ పి.జె.ఎఫ్. రాష్ట్ర అధ్యక్షులు పి.రాజేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వము రద్దు చేసిన వివిధ జర్నలిస్ట్ సంక్షేమ కమిటీలలో తిరిగి యూనియన్లకు స్థానం కల్పించినందుకు, జర్నలిస్ట్ హెల్త్ కార్డు పొడిగింపు ఇవ్వటం,, అదేవిధంగా జర్నలిస్టులకు అవార్డులను ప్రకటిస్తూ జీవో ఇచ్చినందుకు మంత్రికి రాజేష్ ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మరికొన్ని సంక్షేమ పథకాలను తిరిగి పునరుద్ధరించ వలసిందిగా ఆయన మంత్రి నీ కోరారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రవేశపెట్టిన జర్నలిస్టుల బీమా సౌకర్యాన్ని 20 లక్షలకు పెంచి పునర్ధించమని, ప్రజా సంక్షేమే ధ్యేయంగా ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధాన కర్తలు గా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్తున్న రాష్ట్రంలోని 20 సం.రాలు దాటిన జర్నలిస్ట్ లకు అనేక రాష్ట్రాలలో అమలులో ఉన్న విధంగా "జర్నలిస్టుల పెన్షన్స్ స్కీమ్" ఆంధ్ర ప్రదేశ్ లో కూడా అమలులోకి తేవలసిందిగా మంత్రినీ రాజేష్ కోరారు. అదేవిధంగా తొందర్లో జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్య పరిష్కారం చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు పీర్ల శివ రాజేష్ మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అనిల్ సిక్స్ టీవీ బ్యూరో పవన్, 99 టీవీ ప్రతినిధులు సూర్య బ్యూరో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .....

# కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజా సమస్యలు గాలికొదిలేశారు- మాజీ మంత్రి వెలంపల్లి

- వరద బాధితులకు నిలువ నీడ లేదు.. అధికారులకు చీమ కుట్టినట్లయినా లేదు! - వెలంపల్లి
- మందుకు ఎంఆర్‌పీ రేటు పెడతారు గానీ, నిత్యావసరాలకు పెట్టరా? - వెలంపల్లి
- నాతో కలిసి కొండ ప్రాంతాల్లో తిరిగే దమ్ము, ధైర్యం బుద్ధా వెంకన్నకు ఉందా? - వెలంపల్లి
- రక్తంతో లేఖలు రాసినా చంద్రబాబు నిన్ను గుర్తించాడా?- వెలంపల్లి
- పశ్చిమంలో టీడీపీకి కేడర్ లేదు..పక్క నియోజకవర్గాల నుంచి అభ్యర్థుల దిగుమతి! - వెలంపల్లి
- 2029లో పశ్చిమ గడ్డపై వైఎస్సార్‌సీపీ జెండా ఎగరడం ఖాయం
- మున్సిపల్ ఎన్నికల్లో మేయర్ పీఠం మాదే! - వెలంపల్లి





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 7 :(వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 51వ డివిజన్ (నూతన 46వ డివిజన్) పరిధిలో మాజీ మంత్రి, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 'స్థానిక పోరుకు సిద్ధం ప్రజా సమస్యల పై యుద్ధం' క్షేత్రస్థాయి పర్యటన 3వ రోజు విజయవంతంగా కొనసాగింది. శ్రీమన్నారాయణ హాస్పిటల్, నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద ప్రారంభమైన ఈ పర్యటనలో డివిజన్ ఇన్‌ఛార్జ్ తుపాకుల గురుమూర్తితో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ?పర్యటనలో భాగంగా కొండ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించిన అనంతరం వెలంపల్లి మాట్లాడుతూ, మొన్న సంభవించిన తుపాను/సైక్లోన్ ధాటికి పిచ్చింగ్ కూలిపోయి 3-4 ఇళ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ ఆ బాధితులకు నిలువ నీడ లేకపోయినా ప్రభుత్వంగానీ, అధికారులగానీ కనీస సాయం అందించలేదని విమర్శించారు. కార్పొరేషన్ అధికారులను సంప్రదిస్తే మట్టి తీస్తున్నామని, ఎస్టిమేషన్లు వేస్తున్నామని, దసరా పండుగ తర్వాత చూస్తామని దాటవేస్తూ బిజీగా ఉన్నామని చెప్పడం దారుణమన్నారు. కొండ ప్రాంతాలలో కరెంట్ స్తంభాలు పడిపోయే ప్రమాదంలో ఉన్నా పట్టించుకునే నాథుడే లేడని, పగటిపూట లైట్లు వెలుగుతూ రాత్రిపూట చీకట్లు అలుముకుంటున్నాయని మండిపడ్డారు. ?కూటమి పాలనలో పేద ప్రజలు నవ్వుతూ పలకరించే పరిస్థితి లేకుండా పోయిందని, ఏ పథకమూ అందడం లేదని ప్రజలు కన్నీరుమున్నీరవుతున్నారని తెలిపారు. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారి హయాంలో 'వైఎస్సార్ చేయూత' ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా దక్కితే, నేడు ఆ పథకాన్ని తొలగించి చంద్రబాబు మహిళలను ఘోరంగా అవమానించి కించపరిచారని ఆరోపించారు. భర్త చనిపోయి మూడేళ్లు గడుస్తున్నా పింఛన్ మంజూరు చేయని దుస్థితి నెలకొందన్నారు. కూటమి పాలన వచ్చి రెండున్నరేళ్లయినా కొత్తగా ఒక్క పింఛన్ కూడా ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. మరోవైపు నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటాయని, బియ్యం మూట ధర రూ.2,000 దాటి సామాన్యులు తినడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.

**మందుకు ఎంఆర్‌పీ... నిత్యావసరాలకు లేదా? -- అరుగులపై తాగుబోతుల** ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, వీధుల్లో అరుగుల మీద మందు తాగి కూర్చుంటుండటంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. చంద్రబాబు నాయుడు మందుకు ఎంఆర్‌పీ రేటు ఫిక్స్ చేస్తారు కానీ, పేదలు తినే నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించలేకపోతున్నారని, మద్యం విచ్చలవిడిగా అమ్ముకోవడానికే ప్రాధాన్యమిస్తున్నారని మండిపడ్డారు. ?తెలుగుదేశం నేత బుద్దా వెంకన్న వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ, "నీకు నాతో కలిసి గడప గడపకు తిరిగే దమ్ము, ధైర్యం ఉందా? కొండ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ వచ్చి ప్రజల కష్టాలు తెలుసుకోగలవా?" అని సవాల్ విసిరారు. గతంలో విజయవాడలో ఓసీ స్థానంలో బీసీ మహిళను మేయర్‌గా చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదని, ఈ విషయాన్ని బుద్దా వెంకన్న గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు. ఎమ్మెల్యే, ఎంపీ టికెట్ల కోసం గతంలో రక్తంతో లేఖలు రాసినా చంద్రబాబు నాయుడు నీ రక్తానికి ఏనాడైనా విలువ ఇచ్చాడా అని ప్రశ్నించారు. చంద్రబాబు కాళ్ళు పట్టుకుంటే ఏదో ఇన్‌ఛార్జ్ ఇచ్చారని, అది కూడా వెయిటింగ్ లిస్ట్ మాత్రమేనని, బీసీలకు చంద్రబాబు ఎప్పటికీ న్యాయం చేయలేదని విమర్శించారు. కార్పొరేషన్ ఎన్నికల్లో వార్డు రిజర్వేషన్లు ఇంకా ఖరారు కాకముందే బుద్దా వెంకన్న తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. పశ్చిమ నియోజకవర్గంలో పోటీ చేసేందుకు అభ్యర్థులు దొరకక్క వైఎస్సార్‌సీపీ నాయకుల చుట్టూ ప్రలోభాలతో తిరుగుతున్నారని, సెంట్రల్ నియోజకవర్గం నుంచి అభ్యర్థులను దిగుమతి చేసుకునే దుస్థితిలో టీడీపీ ఉందని ఎద్దేవా చేశారు. పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీకి కేడర్ లేదని, ఈ నియోజకవర్గం ఎప్పుడూ కాంగ్రెస్, కమ్యూనిస్ట్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలకే కంచుకోట అని స్పష్టం చేశారు. ?2019 నుంచి 2024 వరకు వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష పార్టీల కార్యక్రమాలకు తాము ఎన్నడూ అడ్డుపడలేదని, ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించామని గుర్తుచేశారు. కానీ నేడు కూటమి నాయకులు భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారని, ఎన్ని కుట్రలు చేసినా ప్రజల పక్షాన నిలబడి అదే జోష్‌తో పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రానున్న విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గంలోని అత్యధిక డివిజన్లను కైవసం చేసుకుని మేయర్ పీఠాన్ని దక్కించుకుంటామని, అలాగే 2029 సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేసి భారీ మెజార్టీతో ఎమ్మెల్యే స్థానాన్ని గెలుచుకుంటామని వెలంపల్లి ధీమా వ్యక్తం చేశారు.

# గుంతలు రహిత నగరంగా విజయవాడ ను ఉంచాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 7 :(వార్త ప్రభ ప్రతినిధి )**గుంతలు రహిత నగరంగా విజయవాడ ను ఉంచాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఏలూరు రోడ్డులో క్షేత్రస్థాయిలో పర్యటించి రహదారులపై ఉన్న గుంతలు, రోడ్డు మరమ్మతులు, పారిశుద్ధ్య నిర్వహణ, డివైడర్ల వద్ద గ్రీనరీ తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా, గుంతలు లేని రహదారులతో సుందరంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. రహదారులపై ఎక్కడైనా మరమ్మతులు అవసరమైనట్లు గుర్తించిన వెంటనే వాటిని చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మ్యాన్‌హోల్స్‌ను రోడ్డు లెవెల్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పొంగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. డివైడర్ల వద్ద నిరంతరం పరిశుభ్రతను పాటిస్తూ, గ్రీనరీని మరింత పెంచాలని, ఇప్పటికే ఉన్న గ్రీనరీ దెబ్బతినకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ధర్నా చౌక్‌లోని అన్న క్యాంటీన్‌ను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్న క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నిర్వహణను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. అన్న క్యాంటీన్‌కు వచ్చే ప్రజలకు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, నిర్వహణలో ఏ చిన్న లోటుపాట్లు గుర్తించినా వెంటనే వాటిని సరిచేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కే. ప్రభుదాస్, చీఫ్ సిటీ ప్లానర్ కే. సంజయ్ రత్నకుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపాలకృష్ణమూర్తి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి. అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్బన్ క్రెచ్‌ల ఏర్పాటుపై డోనర్లు, ప్రాజెక్ట్ మేనేజర్లతో సమీక్ష

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 7 :(వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని తన చాంబర్‌లో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) మరియు ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు.సి.డి) డాక్టర్ డి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నగరంలో ఏర్పాటు చేయనున్న అర్బన్ క్రెచ్‌లకు సంబంధించిన డోనర్ సంస్థల ప్రతినిధులు, ప్రాజెక్ట్ మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ, విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉద్యోగాలు లేదా వ్యాపారాలు చేసుకుంటున్న స్వయం సహాయక బృందాల మహిళలు తమ పిల్లలను సురక్షితంగా చూసుకునేందుకు నగరంలో ఐదు అర్బన్ క్రెచ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా పైలట్ ప్రాజెక్ట్‌గా కొత్త రాజరాజేశ్వరిపేటలో ఒక అర్బన్ క్రెచ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అర్బన్ క్రెచ్‌ల నిర్వహణలో భాగంగా ఒక్కో క్రెచ్‌కు ఇద్దరు టీచర్లు, ఒక హెల్పర్ చొప్పున సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మొత్తం ఐదు క్రెచ్‌లకు అవసరమైన 10 మంది టీచర్లు, 5 మంది హెల్పర్లకు శిక్షణ కార్యక్రమాన్ని మధురానగర్ కమ్యూనిటీ హాల్‌లో బుధవారం ప్రారంభించినట్లు కమిషనర్ వెల్లడించారు. మొత్తం రూ.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఐదు అర్బన్ క్రెచ్‌లలో రూ.45 లక్షలను డోనర్ సంస్థ ఐ ఎమ్ సీ సెక్యూరిటీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సమకూరుస్తున్నట్లు తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థతో అనుసంధానంగా ఈ అర్బన్ క్రెచ్‌ల కార్యక్రమాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని, భవిష్యత్తులో ఇటువంటి మరిన్ని సామాజిక కార్యక్రమాలను చేపట్టేందుకు తమ సంస్థ ఆసక్తి చూపుతోందని సంస్థ ప్రతినిధులు కమిషనర్‌కు తెలిపారు. ఈ సమావేశంలో ఐ ఎమ్ సీ సెక్యూరిటీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి కరోలినా బ్రొజోవ్స్కా , సనా, మొబైల్ క్రెచెస్ ప్రతినిధి, గార్వ్ నగర్, స్టేట్ కోఆర్డినేటర్ సాయి కృష్ణ, మెప్మా నుంచి జంక్ శ్రీనివాస్, జోయెల్, యూసీడీ టెక్నికల్ ఎక్స్పర్ట్ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీకి సంఘీభావంగా పశ్చిమ లో సేవా జ్యోతి యాత్ర



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 7 :(వార్త ప్రభ ప్రతినిధి)** ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితాన్ని పురస్కరించుకొని "సేవా సంకల్ప్ అభియాన్" లో భాగంగా కొత్తపేట కేబీఎన్ కళాశాల నుంచి భవానిపురం ఎన్డీయే కార్యాలయం వరకు సేవా జ్యోతి యాత్ర నిర్వహించారు. బీజేపీ యువమోర్చా జిల్లా అధ్యక్షుడు గోటిక శివకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన "సేవా జ్యోతి యాత్రలో" వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ , ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్,మిజోరాం మాజీ గవర్నర్ కొమరం రాజశేఖర్,టీడీపీ పశ్చిమ ఇన్చార్జ్ బుద్ధా వెంకన్న, బీజేపీ స్టేట్ ప్రోటోకాల్ ఇన్చార్జ్ పాతూరి నాగ భూషణం, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజీ, బీజేపీ ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ భాష, యువమోర్చా ఇన్చార్జ్ హరికృష్ణ , యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి నాగిరెడ్డి మాజీ కార్పొరేటర్లు బీజేపీ నేతలు పలు కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# బీఎల్‌సీ పథకం మళ్లీ అందుబాటులోకి వచ్చింది



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 7 :(వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు బీఎల్‌సీ పథకం ద్వారా రూ.2.50 లక్షల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. స్థానిక64వ డివిజన్ కండ్రికలో బిఎల్సీ స్కీం పథకం ద్వారా లబ్ది పొందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే బొండా ఉమా శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో, తాను ఎమ్మెల్యేగా విజయం సాధించిన అనంతరం మరోసారి బీఎల్‌సీ పథకం అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్నామనడానికి బీఎల్‌సీ పథకం అమలే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో టీడీపీ కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విమర్శించిందని, అయితే ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే హామీల అమలుకు శ్రీకారం చుట్టామని చెప్పారు. ముఖ్యంగా వృద్ధులు, వితంతువులకు పెంచిన పింఛన్‌ను అమలు చేసి, సామాజిక భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం పనిచేస్తోందని బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు కె. రవికుమార్, ప్రధాన కార్యదర్శి బాబు,పొన్నంగిరి శేషగిరిరావు, వింజమూరి సతీష్ టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ లో చేస్ అకాడమీ స్కేటర్స్ సత్తా - 11 పతకాలు కైవసం






**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 7 :(వార్త ప్రభ ప్రతినిధి )**విజయవాడ 38వ కృష్ణా డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ - 2026 పోటీలలో యనమలకుదురు తాడిగడప డొంక రోడ్డు లోని చేస్ స్కేటింగ్ అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ నెల 2, 3, 4 తేదీలలో గన్నవరంలో జరిగిన ఈ ఛాంపియన్ షిప్ లో చేస్ అకాడమీ విద్యార్థులు లి2 గోల్డ్, 3 సిల్వర్, 6 బ్రాంజ్ మెడల్స్‌లి తో సత్తా చాటారు. పతకాలు సాధించిన విజేతలు జీ రుద్వీర్, జీ జాన్వీ, కె కోరేష్, జంపాని సాయి దర్ష్, ఎం దక్షిత్, కె హరిన్, లను అకాడమీ యాజమాన్యం ఘనంగా అభినందించింది. ఈ సందర్భంగా తాడిగడప డొంక రోడ్డు వద్ద ఉన్న చేస్ స్కేటింగ్ రింక్ వద్ద విజేతలకు అభినందన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిన్నమనేని సిద్ధార్థ ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ గన్నవరం డాక్టర్ మౌనిక, డాక్టర్ హనీషా, పాల్గొని విజేతలకు మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే క్రీడల పట్ల ఆసక్తి చూపుతూ జిల్లా స్థాయిలో పతకాలు సాధించడం గర్వకారణమని, రాబోయే రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో కూడా ఇదే స్ఫూర్తితో రాణించాలని ఆకాంక్షించారు. అకాడమీ అధినేతలు జె రఘురామ్, ఎం జయరాం, వి వెంకటేష్ లు మాట్లాడుతూ తమ అకాడమీ నుండి మరింత మంది స్కేటర్లను జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం చేస్ అకాడమీ సిబ్బంది కోచ్ కె శ్రీధర్, కె విజయలక్ష్మీ, వెంకటేష్ లను విజేతల తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ స్కేటర్స్ వీరి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టన్నెలింగ్, రాక్ మెకానిక్స్ లో ఇబ్రహీంపట్నం యువకుడి సత్తా

**ప్రపంచంలోని టాప్-1000 పరిశోధకుల జాబితాలో డా. చంద్రహాస్‌కు 839వ ర్యాంక్**



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 07(వార్తా ప్రభ ప్రతినిధి):** ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నానికి చెందిన డాక్టర్ నిడుముక్కల చంద్రహాస్ టన్నెలింగ్, రాక్ మెకానిక్స్ రంగంలో ప్రపంచస్థాయిలో ప్రతిభ కనబరిచారు. 2021--25 సంవత్సరాలకు సంబంధించి ఇంటర్నేషనల్ రీసెర్చ్ సొసైటీ స్కాలర్లీ ఇండెక్స్ ప్రకటించిన ప్రపంచంలోని టాప్-1000 మంది పరిశోధకుల జాబితాలో డాక్టర్ చంద్రహాస్ 839వ ర్యాంక్ సాధించారు. అలాగే భారత్‌లో 19వ ర్యాంక్ పొందారు. టన్నెలింగ్, రాక్ మెకానిక్స్ రంగాల్లో ఆయన చేసిన పరిశోధనలు, విశేష కృషికి ఈ గుర్తింపు లభించింది. డాక్టర్ చంద్రహాస్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) ధన్‌బాద్ నుంచి ఎంటెక్, పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఇబ్రహీంపట్నంలోని రాయల్ బ్రిలియంట్స్ హైస్కూల్ చైర్మన్ నిడుముక్కల శివశంకరరావు కుమారుడైన డాక్టర్ చంద్రహాస్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడంపై స్థానికులు, విద్యావేత్తలు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ బోరును ఆక్రమించడం సరికాదు..



**తొర్రూరు అక్టోబర్ 07 (వార్తప్రభ):** అమర్ సింగ్ తండ గ్రామ పంచాయతీ పరిధిలోని భూక్య తండ--ఏనేమిద తండ ప్రాంతంలో గ్రామ ప్రజల తాగునీటి అవసరాల కోసం ఏర్పాటు చేసిన బోరును అక్రమంగా ఆక్రమించడం సరికాదని భూక్య తండా ప్రజలు అధికారులను కోరారు. భూక్య తండా ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం, 26-01-2009న గ్రామ పంచాయతీ నిధులతో ప్రజల తాగునీటి అవసరాల కోసం బోరు, చేతిపంపు ఏర్పాటు చేశారు. ఇందుకోసం భాస్కర్ ఆయన తండ్రి స్వర్గీయ భూక్య సోమ్లా (గుండా), తండ్రి స్వర్గీయ భీమ్లా నాయక్ , గ్రామ ప్రజల ప్రయోజనం కోసం స్థలాన్ని భూదానం చేసినట్లు తెలిపారు. అలాగే సీసీ రోడ్డు నుంచి బోరు, చేతిపంపు వద్దకు ప్రజలు వెళ్లేందుకు అవసరమైన దారిని కూడా ప్రజల వినియోగం కోసం ఇచ్చినట్లు పేర్కొన్నారు.అయితే ప్రస్తుతం బోరు, చేతిపంపు ఉన్న స్థలం, ప్రజలు వెళ్లే దారికి భూక్య శ్రీనివాస్, భూక్య నవల, భూక్య లక్ష్మా, భూక్య రవి, భూక్య విరోజా, భుక్య గోపి వారి కుటుంబ సభ్యులు, కొంతమంది వ్యక్తులు అంకుల్ సృష్టిస్తున్నారని భాస్కర్ తెలిపారు. ఈ విషయంపై గ్రామ పంచాయతీ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, భూదానం చేసిన స్థలం, బోరు, చేతిపంపు, ప్రజల దారిని పరిశీలించి వాస్తవ పరిస్థితిని నమోదు చేయాలని కోరారు. ఆక్రమణలు లేదా అడ్డంకులు ఉన్నట్లు నిర్ధారణ అయితే వాటిని తొలగించి, బోరు, చేతిపంపు మరియు ప్రజల దారిని తిరిగి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.ఈ విషయంపై గతంలో సంబంధిత అధికారులకు చేసిన విజ్ఞప్తులను కూడా పరిగణనలోకి తీసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# 'స్వచ్ఛ ఆసుపత్రి'గా కానుమోలు.. డాక్టర్ వాహినికి ఘన సన్మానం



**హనుమాన్‌జంక్షన్, అక్టోబర్ 3 (వార్తాప్రభ:** స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర 2026 రాష్ట్రస్థాయి అవార్డుల్లో 'స్వచ్ఛ ఆసుపత్రి' విభాగంలో కానుమోలు ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రికి రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ కే.వాహిని ఈ అవార్డును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా, ఆయుష్ డైరెక్టర్ రాణంకి గోపాలకృష్ణ సమక్షంలో అందుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ వాహినిని అభినందిస్తూ స్రవంతి చిట్ఫండ్స్ అధినేత వీరమాచినేని సత్య ప్రసాద్, కానుమోలు గ్రామస్తుల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గన్నవరం నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు చింతల వెంకట శివ అప్పారావు, కో-ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షుడు దుర్గారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయుర్వేద ప్రాంతీయ ఉప సంచాలకురాలు డాక్టర్ కృష్ణవేణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా ఆయుష్ అధికారి, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సుంకర సాంబశివరావు, ఆసుపత్రి సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, పచ్చదనాన్ని పెంపొందించడం, రోగులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు మెరుగైన వైద్య సేవలు అందించినందుకు డాక్టర్ వాహిని చేస్తున్న కృషిని గ్రామస్తులు, జడ్పీహెచ్ హై స్కూల్ ఉపాధ్యాయులు, రోగులు అభినందించారు. ఈ అవార్డు కానుమోలు గ్రామానికే గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.

# సర్వేయర్ పై దాడి చేసిన వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు

**చేజర్ల అక్టోబర్ 07 (వార్తాప్రభ)** చేజర్ల మండలం కాకివాయి గ్రామ సర్వేయర్ గా విధులు నిర్వహిస్తున్న కండే సురేష్ అనువారు తేదీ 29-09-2026న కాకి వై గ్రామంలోని సర్వే నంబర్ 477 లో ఎ 2.51 సెంట్ల భూమికి సంబంధించి గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియలో భాగంగా కొలతలు నిర్వహించు నిమిత్తము సదరు భూమికి పట్టాదారు లేక అనుభవదారులుగా ఉన్న సన్నపనేని సుందర రామా నాయుడు తండ్రి పెంచల నాయుడు వారి భూమి వద్దకు వెళ్లటము జరిగినదని ఆ సమయంలో కండాపురం గ్రామ నివాసులైన గుడిపాటి పెంచలయ్య తండ్రి పెంచలయ్య మరియు కర్ణం లక్ష్మీనారాయణ తండ్రి నరసయ్య అనువారు అక్కడికి వచ్చి దౌర్జన్యంగా సర్వేయర్ వద్ద ఉన్న సర్వే పరికరాలను లాక్కొని దుర్భాషలాడుతూ తనపై దాడి చేయడానికి ప్రయత్నించి భయభ్రాంతులకు గురి చేయుచూ ప్రభుత్వ ఉద్యోగి అయినా తన విధులకు ఆటంకము కలిగించుట జరిగినదని పై వ్యక్తులపై తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ గ్రామ సర్వేయర్ కాకివాయి గ్రామము వారి నివేదికను సమర్పించినారని ఈ విషయం దృష్ట్యా గ్రామ సర్వేయర్ వారి నివేదికను అనుసరించి పై సంఘటనపై తగు విచారణ జరిపి విధులకు ఆటంకం కలిగించిన సంబంధిత వ్యక్తులపై దత్తత ప్రకారం తీసుకొని చర్యల వివరాలు తహాశీల్దారు కార్యాలయానికి తెలియజేయాలని నివేదిక రూపంలో స్టేషన్ హౌస్ అధికారికి పంపించడం జరిగింది.దీనిపై వెంటనే స్థానిక ఎస్సై అయ్యప్ప కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి పూర్తి వివరాలుతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బాలాజీ నగర్ సబ్ స్టేషన్ పరిధిలో నేడు గురువారం విద్యుత్ అంతరాయం



**జవహర్ నగర్, అక్టోబర్ 7(వార్తా ప్రభ):**కీసర సర్కిల్‌జవహర్‌నగర్ పరిధిలోని 33/11 కేవీ బాలానగర్ (బాలాజీ నగర్) సబ్ స్టేషన్ పరిధిలో హెచ్‌ఆర్‌డీసీఎల్ రోడ్డు విస్తరణ పనుల నిమిత్తం అక్టోబర్ 8, 2026 (గురువారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. 11 కేవీ ఫీడర్లను కొత్తగా ఏర్పాటు చేసిన టవర్లు మరియు పోల్స్‌పైకి మార్చే పనుల కారణంగా వివిధ ప్రాంతాల్లో వేర్వేరు సమయాల్లో కరెంట్ నిలిపివేయనున్నట్లు ఏఈ హెచ్. సాంబశివ రావు తెలిపారు.?ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 02:00 వరకు (4 గంటలు) 11 కేవీ సాయిబాబా, శివాజీనగర్, ఆనంద్‌నగర్, మహాలీ నగర్ ఫీడర్ల పరిధిలో; మధ్యాహ్నం 02:00 నుండి సాయంత్రం 05:00 వరకు (3 గంటలు) 11 కేవీ లక్ష్మీ నరసింహ, సంతోష్ నగర్ ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదు. అలాగే ఉదయం 10:00 నుండి సాయంత్రం 05:00 వరకు (7 గంటలు పూర్తి రోజు) 11 కేవీ డెంటల్ కాలేజ్ ఫీడర్ కింద పవర్ కట్ ఉంటుంది.?ప్రభావిత ప్రాంతాలు: వీఆర్ఓ ఆఫీస్ రోడ్, మోహన్ రావు కాలనీ, బాలాజీ నగర్ మెయిన్ రోడ్, సిల్వర్స్ గల్లీ, వెంకటేశ్వర కాలనీ, సాయిబాబా కమాన్ రోడ్, ఫైరింగ్ కట్టా శాంతి నగర్, ఆనంద్ నగర్, మార్వాడీ లైన్, శివాజీ నగర్, సంతోష్ నగర్, చెన్నపూర్, సీఎస్ఐ చర్చి కాలనీ, భగత్ సింగ్ బీ.నగర్ మెయిన్ రోడ్, ఎక్స్-సర్పంచ్, మార్కెట్ రోడ్, సీపీఐ కాలనీ, కల్యాణ సులోచన ఎన్క్లేవ్, భిక్షపతి తోట, వీకే ఎన్క్లేవ్, సిల్వర్స్ ఈగల్ కాలనీ, ఆంధ్ర బ్యాంక్ బ్యాక్ సైడ్, చంద్రపురి కాలనీ, కేపీఎన్ కాలనీ, బిగ్ మసీద్, శ్రీరామ్ నగర్ కాలనీ, బృందావన్ కాలనీ, సిటిజెన్ కాలనీ, హనుమాన్ టెంపుల్, సుక్కం కుంట, జ్యోతి కాలనీ, బజరంగ్ నగర్, వీరభద్ర కాలనీ, న్యూ వెంకటేశ్వర కాలనీ, భక్త భాయి కాలనీ, గీతాంజలి స్కూల్, ముత్తుస్వామి కాలనీ, జేఎస్పీ స్కూల్, భద్రయ్య వెంచర్, కేఎల్‌ఆర్ వాటర్ ప్లాంట్, శివాలయం టెంపుల్ మరియు చుట్టుపక్కల ప్రాంతాలు.?పనులు పూర్తికాగానే విద్యుత్ సరఫరా వెంటనే పునరుద్ధరించబడుతుందని, వినియోగదారులు టీఎస్ఎస్‌పీడీసీఎల్ శాఖకు సహకరించాలని కోరారు.

# రోడ్లపై బూడిద లారీల బీభత్సం!

- ఓవర్‌లోడ్‌తో దూసుకెళ్తున్న వాహనాలు.. బూడిద చిమ్ముతూ ప్రయాణం
- కళ్లనిండా బూడిద.. వాహనదారులకు తప్పని తిప్పలు
- ప్రమాదం పొంచి ఉందంటూ వాహనదారుల ఆందోళన
- పోలీసులు, ఆర్టీఏ అధికారులు ఎక్కడ? తనిఖీలు లేవా.. చర్యలు తీసుకోరా?





**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్:ప్రధాన రహదారులపై బూడిదను తరలిస్తున్న భారీ లారీల ప్రయాణం వాహనదారులకు ఆందోళన కలిగిస్తోంది. ఓవర్‌లోడ్‌తో బూడిదను తరలిస్తున్న కొన్ని లారీలు రోడ్డుపై దుమ్ము, బూడిద చిమ్ముతూ వెళ్తుండటంతో వెనుక వచ్చే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కళ్లముందు బూడిద కమ్ముకోవడంతో వాహనం నడపడం కష్టంగా మారుతోందని, ఒక్కసారిగా బూడిద ఎగసిపడితే ముందున్న వాహనాలు కనిపించక ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.

**నిబంధనలు గాలికొదిలేశారా?** బూడిదను తరలించే లారీల్లో సరైన కవరింగ్, లోడ్ పరిమితి వంటి నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే దానిపై అధికారులు తనిఖీలు నిర్వహించాలని వాహనదారులు కోరుతున్నారు. రహదారిపై బూడిద చిందిస్తూ వెళ్తున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**అధికారుల తనిఖీలు ఏవీ?** పోలీసులు, ఆర్టీఏ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించే లారీలపై చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. ప్రజల భద్రతకు ముప్పు కలిగే పరిస్థితులు ఏర్పడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై మండిపడుతున్నారు.ఓవర్‌లోడ్, సరైన కవరింగ్ లేకుండా బూడిద తరలిస్తున్న లారీలపై చర్యలు తీసుకుని రహదారులపై బూడిద చిందకుండా కట్టడి చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

# పోషకాహార మాస ఉత్సవాలు..





**పెనుగంచిప్రోలు - అక్టోబర్ 7( వార్త ప్రభ )** ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లు ప్రాజెక్ట్ పరిధిలోని పెనుగంచిప్రోలు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, 3నందు పౌష్టికహర మాసోత్సవం సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పౌష్టికాహారాన్ని గురించి గర్భిణీ స్త్రీలకు బాలింతలకు తల్లులకు వారు తీసుకోవలసిన పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారం కాక అదనపు ఆహారాన్ని చిరుధాన్యాలు ఆకుకూరలు గుడ్లు పాలు రాగిజావ తీసుకోవాలని వివరిస్తూ ప్రీ స్కూల్ పిల్లల యొక్క తల్లులకు ప్రీ ప్రైమరీ స్కూల్ యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఇందులో భాగంగా భేటీ బచావో భేటీ పడవో గురించి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర మరియు ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం గురించి మిషన్ వాత్సల్య గురించి తల్లులకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ కార్యకర్తలకు హెల్పర్లకు సన్మానం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు బాలింతలు తల్లులు అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు.. అలాగే మండలం లోని అనిగండ్ల పాడు గ్రామం లో అంగన్వాడీ కేంద్రం 3 నందు పోషణ ఉత్సవ సేవా సంకల్పం కార్యక్రమంనిర్వహించడం జరిగింది. అలాగే ప్రీ స్కూల్ పిల్ల ల కు కూడ స్కూల్ పెట్టె పీస్‌పౌ ష్టి కా హా రంతో పాటు వాళ్లకి ప్రిస్కులు విద్యను అందిం చదాని గురించి తల్లు లకు అవగాహన కల్పించి న్నారు.ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీ లు, బాలింతలు, పిల్లలు, తల్లులు, అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు..

# కమ్యూనిటీ హాల్ స్థలంలో మొక్కలు నాటాలని వినతి...



**నూజివీడు;అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నూజివీడు ముసునూరు గ్రామంలో ముసునూరు మాలపల్లి కొత్త కాలనీలోని కమ్యూనిటీ హాల్ ఖాళీ స్థలంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని అంబేద్కర్ సేవా ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాటి వర కిషోర్ కోరారు.ఈ మేరకు బుధవారం ముసునూరు మండల ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. కమ్యూనిటీ హాల్ స్థలంలో నాటేందుకు తాను ఇప్పటికే 50 మొక్కలను పెంచి సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. మొక్కలు నాటేందుకు ఏపీవో ఆధ్వర్యంలో కూలీలను ఏర్పాటు చేసి, వాటి రక్షణ కోసం ముళ్లకంచె బుట్టలు ఏర్పాటు చేయించాలని కోరారు.నాటిన మొక్కలకు నీరు అందించేందుకు కమ్యూనిటీ హాల్ స్థలానికి పంచాయతీ పంపు నీటి కనెక్షన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అంబేద్కర్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహాయంతో స్థలానికి సిమెంట్ పోల్స్, ఇనుప తీగలతో రక్షణ కంచె ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు.మొక్కలు నాటే కార్యక్రమానికి మండలంలోని సంబంధిత అధికారులను ఆహ్వానించి, వారి సమక్షంలో కార్యక్రమాన్ని నిర్వహించేలా అధికారులు సహకరించాలని ప్రత్తిపాటి వర కిషోర్ కోరారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ఎప్పుడు..? నిరుపేదల ఎదురుచూపులాగేదెన్నడు..?

- ఇదిగో రేపు అదిగో మాపు అంటూ కాలయాపన చేయొద్దని ప్రజల ఆవేదన ఆరోపణ..
- అర్హులైన వారికి ఇండ్ల పంపిణీ చేయాలని పోరాటం చేసిన వారిని జైల్లో పెట్టిన వైనం..
- ప్రశ్నిస్తూ కథనాలు రాసినందుకు జర్నలిస్టును సైతం ఓ పార్టీ నాయకుడిగా సృష్టించి అక్రమ కేసులు జైలు.
- అధికార పార్టీ కనుసన్నల్లో కమిషనర్ ఇండ్లను కేటాయిస్తున్నారని బహిరంగ చర్చ. టీఆర్ఎస్ కౌన్సిలర్ల ఆరోపణ..
- పారదర్శకంగా ఇండ్లు కేటాయించాలని అడిగిన కొందరు కౌన్సిలర్లతో వాగ్వివాదం చేసిన కమిషనర్.
- ఎమ్మెల్యే చెప్పిందే చేస్తానని నిర్మోహమాటంగా మున్సిపల్ కమిషనర్ చెబుతున్నట్లు సమాచారం. (జూలూరి కిరణ్).




**తొర్రూరు అక్టోబర్ 07 (వార్తాప్రభ):** పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణ కేంద్రంలోని గోపలగరి రోడ్డులో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు గత ప్రభుత్వ హయాంలోనే పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 3 సంవత్సరాలవుతున్న నేటికి ఆ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుంది. సంబంధిత ఉన్నతాధికారులు రావడం 15 రోజుల్లో పంపిణీకి సిద్ధం చేయాలనడం వెల్లడం తప్ప వాటిని పంపిణీ చేసిన దాఖలాలు లేవని పట్టణ కేంద్రంలోని పలువురు బహిరంగంగా ప్రజలు చర్చించుకోవడమే కాకుండా భారత రాష్ట్ర సమితి కౌన్సిలర్లు ఆరోపిస్తూ వాగ్వివాదానికి దిగిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. ఈ విషయంపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పలు రకాల నిరసనలు రిలే దీక్షలు ధర్నాలు వినతి పత్రాలు ఇవ్వడంతో పాటు ఇండ్లు లేని నిరుపేద లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేసిన సందర్భాలు కూడా లేకపోలేదు. ఈ విషయంలో అర్హులైన నిరుపేదలకు ఇండ్లను పంపిణీ చేయాలని పోరాటం చేసిన సిపిఎం పార్టీ నాయకులు ముగ్గురిని ఆ ముగ్గురు తో పాటు ఓ జర్నలిస్టు పై కూడా అక్రమ కేసులు బనాయించి సిపిఎం నాయకుడిగా చిత్రీకరించి కేసులు పెట్టి ఆ జర్నలిస్టుని సైతం జైలుకు పంపించిన విషయంలో అధికార పార్టీ మరియు పోలీసుల తీరుపై పలు రకాలుగా పట్టణంలో చర్చించుకున్నారు. ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాటంలో డబ్బులు వసూలు చేశారని సిపిఎం నాయకులు పై మరియు ఓ జర్నలిస్టుపై అబండాలు వేయడంతోపాటు అక్రమంగా ఇండ్లు స్వాధీనం చేసుకున్నారని అధికార పార్టీ ఎమ్మెల్యే, మరియు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒత్తిడితో పోలీసులు అక్రమ కేసులు బనాయించి కేసులు పెట్టినట్లు తేటతెల్లంగా కనిపిస్తుందని పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. ఇలా అక్రమ కేసులు బనయించడానికి ప్రజలు మిమ్మల్ని గెలిపించలేదని ప్రజా సేవ చేయడానికి గెలిపించారని తక్షణమే ఎమ్మెల్యే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఇండ్లను అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయాలని ప్రజలు పార్టీల నాయకులు మేధావులు కోరుకుంటున్నారు.

**-వార్తలు రాస్తున్నాడని అధికార పార్టీ ఒత్తిడికి పోలీసులు అక్రమ కేసులు,, రిమాండ్**



ఇండ్ల పంపిణీ విషయంలో అధికార పార్టీకి వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నాడని పోలీసు లు కొందరి కలం కార్మికుల ప్రోత్బలంతో జర్నలిస్టుని సిపిఎం నాయకుడిగా చిత్రీకరించి అక్రమ కేసులు బనాయించి నన్ను జైల్లో పెట్టించారని... అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్లు ఇండ్లు పంపిణీ చేయాలని... అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు తప్పు చేస్తున్నారని కథనాలు రాయడం వల్లనే నన్ను సిపిఎం నాయకుడిగా చిత్రీకరించి అక్రమ కేసులు బనాయి ఇచ్చి జైల్లో పెట్టించారని జర్నలిస్ట్ కొమ్మనబోయిన యాకయ్య ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపించారు. అధికార పార్టీ నాయకులు చేస్తున్న తప్పులను గుర్తించి కథనాలు రాస్తే సరిదిద్దుకోవాల్సింది పోయి అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసం అని... ప్రశ్నించే కలం కార్మికుల గొంతు నొక్కి అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి పోలీసులు కూడా తలగడం ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు విమర్శలను సరి చేసుకోవాలి కానీ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించకూడదని... అలా అని పోలీసులను కూడా ఒత్తిడి చేయడం సరికాదని భుజాలు తడుముతూ కథనాలు రాస్తే ఆ తప్పులను సరిదిద్దుకోవాలి కానీ కలం కార్మికులు అయిన వారిపై అక్రమ కేసులు బనాయించడం సరికాదని అక్రమ కేసులు బనాయించేందుకు కలం కార్మికులు కూడా సహకరించడం విడ్డూరంగా ఉందని యాకయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

**-ఇండ్ల కేటాయింపు పరదర్శకంగా నిర్వహించాలి. కౌన్సిలర్ తూర్పాటి రవి.**

పట్టణ కేంద్రంలోని గోపల గిరి రోడ్డులో నిర్మాణాలు పూర్తయిన ఇళ్లను అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని 3వ వార్డు కౌన్సిలర్ తూర్పాటి రవి అన్నారు. ఈ విషయంలో కమీషనర్ను అర్హులైన వారికి కేటాయింపు విషయంలో వార్డుకు వచ్చినప్పుడు మా సహకారం కూడా తీసుకోవాలని కమిషనర్ కు విన్నవిస్తే మీ సహకారం నేను ఎందుకు తీసుకుంటాను ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లు చెప్పిందే వింటానని చెప్పడం ఏమిటంటే వార్డ్ కౌన్సిలర్ తూర్పాటి రవి ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలోనే నిర్మాణాలు పూర్తయ్యాయని చిన్నచిన్న పనులు మిగిలిపోయాయని వాటిని పూర్తి చేసి ఇవ్వకుండా మూడు సంవత్సరాలుగ కాలయాపన చేయడమేమిటని తూర్పాటి రవి ప్రశ్నించారు. తక్షణమే ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలకు ఇండ్లను కేటాయించాలని కోరారు.

**-కమిషనర్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నాయకుల కనుసన్నల్లో అనర్హులకు ఇండ్ల కేటాయింపు..**

తొర్రూరు పట్టణ కేంద్రంలోని నిర్మాణాలు పూర్తయిన ఇండ్లను కమీషనర్, ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, కాంగ్రెస్ పార్టీ తొర్రూరు నాయకుల ఇష్టం వచ్చినట్లు అనర్హులకు కేటాయిస్తున్నారని... నా ఇష్టం వచ్చినట్లు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెప్పినట్లే నేను నడుచుకుంటానని నిర్మోహమాటంగా చెప్పడమేమిటని నాలుగవ వార్డు కౌన్సిలర్ పేర్ల జంపన్న ప్రశ్నించారు. వార్డులో అర్హులు ఎవరో..? అనర్హులు ఎవరో...?; వార్డు కౌన్సిలర్ల ను అడిగితే తెలుస్తుంది కానీ వార్డు కౌన్సిలర్ల సహకారంతో లబ్ధిదారుల ఎంపిక చేయాల్సి ఉండగా.. కమిషనర్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెప్పింది చేస్తానని నా ఇష్టం వచ్చినట్లే ఇండ్లు కేటాయిస్తానని ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో పో కలెక్టర్ కు చెప్పుకుంటావా అని మాపై దురుసుగా ప్రవర్తించడం ఎంతవరకు సమంజసం అని.. కౌన్సిలర్లమైన మా పరిస్థితే ఇలా ఉంటే ఇక సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందో జిల్లా ఉన్నతాధికారులు గమనించి పారదర్శకంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు కేటాయించే విధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని 4వ వార్డు కౌన్సిలర్ పట్టర్ల జంపన్న కోరారు.

**-అధికార ప్రతిపక్ష పార్టీల జోక్యం ఉండకుండా ఇండ్ల పంపిణీ పారదర్శకంగా చేపట్టాలి.. కొత్తపల్లి రవి.**



తొర్రూరు పట్టణ కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్లో ఇండ్ల కేటాయింపులో అధికార ప్రతిపక్ష పార్టీల జోకే ఉండకుండా అధికారులు అర్హులైన నిరుపేదలకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. ఇటీవల పలువురు పలు రకాలుగా పంపిణీ విషయంలో జోక్యం చేసుకుంటున్నారని పార్టీ నాయకుల జోక్యం లేనప్పుడే ఇండ్ల పంపిణీ పారదర్శకంగా కొనసాగుతుందని.. ఈ విషయంలో అధికారులు అర్హులైన ఇండ్లు లేని నిరుపేదలకు మాత్రమే ఇండ్లు కేటాయించే విధంగా ప్రతిష్ట చర్యలు తీసుకోవాల ని కోరారు. లేనియెడల మా పార్టీ ఆధ్వర్యంలో అనర్హులకు కేటాయిస్తే ఉపేక్షించబోమని కొత్తపల్లి రవి హెచ్చరించారు.

**-డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా నిర్వహిస్తున్నాం... మున్సిపల్ కమిషనర్...**

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో మీపై ఆరోపణలు వస్తున్నాయని వార్తా ప్రభ మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి తొర్రూరు మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ ను చరవాణిలో వివరణ కోరగా... తొర్రూరు పట్టణ కేంద్రంలో గోపలగిరి రోడ్డులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు విషయంలో అర్హులైన నిరుపేద లబ్ధిదారులను మాత్రమే గుర్తించి లిస్టు తయారు చేస్తున్నామని ఇంకా లిస్టు పూర్తి కాలేదని నిష్పక్షపాతంగా అర్హులైన వారికే ఇండ్లు కేటాయింపు జరుగుతుందని అర్హులు ఎవరో గుర్తించి జిల్లా ఉన్నతాధికారులకు లిస్టు పంపిస్తామని జిల్లా ఉన్నతాధికారులు చెప్పిన విధంగానే ఇడ్ల కేటాయింపు జరుగుతుందని తొర్రూరు మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ అన్నారు. వార్డ్ ఆఫీసర్లు నిష్పక్షపాతంగా డబుల్ బెడ్ రూమ్ ల కోసం అర్జీ చేసుకున్న వారి వివరాలు పారదర్శకంగా ప్రలోభాలకు లొంగకుండా నిర్వహిస్తున్నారని ఇంకా లిస్టు పూర్తి కాలేదని కొందరు వచ్చి వారికి అనుకూలంగా ఉన్న వారి పేర్లు పెట్టాలని అనడం సరికాదని వార్డ్ ఆఫీసర్లు పారదర్శకంగా నిర్వహిస్తున్నారని లిస్టు పూర్తి కాగానే జిల్లా ఉన్నతాధికారులకు పంపిస్తామని మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ తెలిపారు.

# గుడివాడ అభివృద్ధిపై ఫోకస్

● వేసవిలో నీటి కష్టాలు ఉండకూడదన్న ఎమ్మెల్యే.. !



**గుడివాడ,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయంలో వాటర్ ట్యాంకులు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, పైప్‌లైన్లు, వాటర్ వర్క్స్, రహదారుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పనులు ఆశించిన స్థాయిలో సాగకపోవడంపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. బేతవోలు, నాగవరప్పాడు చెరువులు, వాటర్ ట్యాంకులు, పైప్‌లైన్ పనులు, నూతన రహదారుల పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రూరల్ గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేస్తున్న నేపథ్యంలో భవిష్యత్ తాగు నీటి అవసరాలకు అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. జనాభా పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని కొత్త ట్యాంకుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పనుల నాణ్యతలో రాజీ లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, తదుపరి సమీక్షకు పూర్తి నివేదికతో రావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, పబ్లిక్ హెల్త్ ఈఈ ప్రవీణ్, డిఈ పాండురంగ, ఎంఈ సతీష్ చంద్ర, మేఘా సంస్థ మేనేజర్ పాండియన్, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదం.. అప్రమత్తంగా ఉండండి !

● ఆదిత్య కళాశాలలో అవగాహన సదస్సు



**గుడివాడ,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిమాపక శాఖ అధికారి వి. శ్రీరామమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదాల కారణాలు, నివారణ మార్గాలు, అత్యవసర పరిస్థితుల్లో పాటించాల్సిన భద్రతా చర్యలపై విద్యార్థులకు వివరించారు. వరదలు, తుఫానులు, భూకంపాలు వంటి ప్రకృతి విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆత్మస్థైర్యంతో వ్యవహరించాల్సిన తీరుపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. రవీంద్రబాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి విపత్తులపై అవగాహన అవసరమని, గ్యాస్ సిలిండర్లు, విద్యుత్ పరికరాల వాడకంలో జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆలియా బేగం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ టి.జె. సతీష్ చంద్ర, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా, సేవా పురస్కార్ కార్యక్రమం నిర్వహించి గుడివాడ పట్టణంలో గల ఆర్టీసీ కాలనీ నందు ఏఎన్ఎం, ఆశ వర్కర్స్, శానిటేషన్ సిబ్బంది లను బిజెపి నాయకులు లింగం చిట్టిబాబు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ నియోజకవర్గ సర్ ఇన్చార్జ్ యర్రపోతు అర్జున్, రెండవ పట్టణ అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ, మీడియా కన్వీనర్ ఆముదాలపల్లి గోవర్ధనాచారి, మేక శ్రీనివాసరావు, బిజెపి నాయకులు మేక శ్రీనివాసరావు, గంజి చక్రధర్, కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

–గుడివాడ,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :

# నిరాశ్రయులకు, వృద్ధులకు ఆహార పొట్లాలు అందజేసిన "అలంకార ప్రసాద్"



**విజయవాడ, అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** స్థానిక ప్రముఖులు,అలంకార్ థియేటర్ అధినేత కాకుమాను శివప్రసాద్ బుధవారం రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో నిరాశ్రయులకు, వృద్ధులకు, ఆహార పొట్లాలు అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా అలంకార్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతినిత్యం మన చుట్టుపక్కల ఎంతోమంది జీవన ఉపాధి లేక తల్లిదండ్రులు , పిల్లలు ఇంట్లో నుంచి తరిమి వేయటం వల్ల ఎంతోమంది ఆహారం కోసం అలమటిస్తున్న వారిని తను నేరుగా చూశానని, అప్పట్నుంచి తన మనసు ఎంతో కలత చెందిందన్నారు. తనకు తోచిన సహాయం ఎంతో కొంత చేయాలని దృఢ సంకల్పంతో గత కొన్ని నెలలుగా వారంలో కొన్ని రోజులు ఈ విధంగా ఆహార పొట్లాలు పంపిణీ చేస్తున్నానని, మునుముందు రోజుల్లో దీనిని ప్రతిరోజు పేదలకు , నిరాశ్రయులకు, అందరికీ తన వంతు సహాయం కొనసాగిస్తానని తెలిపారు.

# ఉత్సాహంగా శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు





**చల్లపల్లి/అవనిగడ్డ,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి విద్యార్థులు బాధ్యతతో వ్యవహరిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు.చల్లపల్లిలోని శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజీలో ఫ్రెషర్స్ డే వేడుకలు బుధవారం ఆహ్లాదకర వాతావరణంలో ఉత్సాహంగా జరిగాయి.కళాశాల ప్రిన్సిపాల్ పెమ్మసాని రమేష్ బాబు పర్యవేక్షణలో జరిగిన వేడుకల్లో ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ)లో మెళుకువలపై అవగాహన పెంపొందించిన డాక్టర్ ప్రేమ్ కుమార్ విద్యార్థులకు అందించిన మోటివేషన్ స్పీచ్ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్, చల్లపల్లి సిఐ కె ఈశ్వరరావు ఎఎంసి ఛైర్మన్ తోట కనకదుర్గ,కంఠంనేని నిరంజన్ తదితరులు వ్యక్తిత్వ వికాసం, ప్రణాళికాబద్ధమైన జీవన విధానంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆహుతులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు.వైస్ ప్రిన్సిపాల్ పి.శంకర్రావుతో పాటు అధ్యాపక,అధ్యాపకేతర బృందం కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# కౌశల్--2026 పోటీలు విద్యార్థుల్లో సృజనాత్మకతకు దోహదం

● కౌశల్--2026 గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా విద్యాశాఖాధికారి పి. రమేష్



**కాకినాడ,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, ప్రతిభ, ఆలోచనా శక్తి, పరిశీలనా దృష్టి, సమస్య పరిష్కార నైపుణ్యాలు,నూతన ఆవిష్కరణల సామర్థ్యాలను వెలికితీసేందుకు నిర్వహిస్తున్న కౌశల్--2026 ప్రతిభాన్వేషణ పోటీలకు సంబంధించిన గోడపత్రికను కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి పి. రమేష్ బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కౌశల్--2026 కార్యక్రమాన్ని భారతీయ విజ్ఞాన మండలి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి మరియు పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి పి. రమేష్ మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా, తమలోని సృజనాత్మకత, పరిశీలనా దృష్టి, తార్కిక ఆలోచన, సమస్య పరిష్కార సామర్థ్యం, కమ్యూనికేషన్ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు కౌశల్--2026 ఒక అద్భుతమైన వేదికగా నిలుస్తుందని అన్నారు.విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి, వారికి సరైన ప్రోత్సాహం అందించడం ద్వారా భవిష్యత్తులో సృజనాత్మక ఆలోచనాపరులు, ఆవిష్కర్తలు, సమాజానికి ఉపయోగపడే యువతను తీర్చిదిద్దవచ్చని ఆయన పేర్కొన్నారు. జిల్లా,రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన విజేతలకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేసి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.8, 9,10వ తరగతుల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనే అవకాశం ఉందని, విద్యార్థుల ఆసక్తి ప్రతిభను వెలికితీసేందుకు క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్, రీల్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కౌశల్--2026 పోటీల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించి, అధిక సంఖ్యలో విద్యార్థులను పాల్గొనేలా ప్రోత్సహించాలని జిల్లా విద్యాశాఖాధికారి పి. రమేష్ కోరారు. ప్రతి పాఠశాల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కె. వెంకటరావు, కార్యదర్శి,జిల్లా కామన్ పరిక్షల విభాగం,కాకినాడ జిల్లా,కె.సాయి,జిల్లా కో-ఆర్డినేటర్, సార్వత్రిక విద్యా పీఠం, వై. అచ్చిరాజు,మండలం విద్యాశాఖాధికారి, ప్రత్తిపాడు, సి.హెచ్. శ్రీనివాసు, ప్రధానకార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం, కాకినాడ జిల్లా,ఎస్. వెంకటేశ్వర, స్టేట్ కోఆర్డినేటర్, కౌశల్--2026, పి. రవిశంకర్, అధ్యక్షులు, మ్యాథమెటిక్స్ ఫోరం, పి. సూర్యమోహన్ రెడ్డి, జిల్లా జాయింట్ కో-ఆర్డినేటర్, కౌశల్--2026, కాకినాడ జిల్లా, కేసరి శ్రీనివాసరావు,జిల్లా కోఆర్డినేటర్, కౌశల్--2026 పాల్గొన్నారు.

# యువతీ యువకులకు సువర్ణావకాశం..



**విజయవాడ,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** విజయవాడలో ఏఐ--ఎలక్ట్రానిక్స్ సాంకేతిక రంగంలో ఉచిత శిక్షణ తో పాటు భోజనం, వసతి, పుస్తకాలు,యూనిఫామ్‌తో పాటు బ్యాగ్, క్యాప్. DDU-GKY and SEEDAP ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ ఉచిత నైపుణ్యాభివృద్ధి పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. ఏఐ--ఎలక్ట్రానిక్స్ సాంకేతిక రంగంలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలనుకునే గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు సువర్ణావకాశం లభించింది . ట్రై లాజిక్ సాఫ్ట్ సొల్యూషన్స్ (ఏపీ) ప్రైవేట్ లిమిటెడ్ వారి విజయవాడ (భవానీపురం, నున్న) లో ఉన్న కేంద్రం నందు ఏఐ--ఎలక్ట్రానిక్స్ సాంకేతిక కోర్సుల్లో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ రవికుమార్ సిరిమల్ల ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ లేదా డిగ్రీ, బిటెక్ , ఐటిఐ ,డిప్లొమా పాస్/ఫెయిల్ అయిన ఆంధ్రా ప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.నాలుగు నెలల వ్యవధి గల ఈ కోర్సులో అత్యుత్తమ తరగతి గది బోధనతో పాటు ప్రయోగశాలల్లో ప్రాక్టికల్ శిక్షణ, ఇంగ్లిష్, సాఫ్ట్ స్కిల్స్ పైన ప్రత్యేక తరగతులు నిర్వహించినట్టు తెలిపారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు తదుపరి హైదరాబాద్(తెలంగాణ), హోసూర్ మరియు బెంగళూరు (కర్ణాటక), శ్రీ సిటీ, విశాఖపట్నం (ఆంధ్రప్రదేశ్), చెన్నై (తమిళనాడు) ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.వయస్సు 18 నుంచి 35 సంవత్సరాలు ఉండాలి అని తెలిపారు ఏఐ--ఎలక్ట్రానిక్స్ సాంకేతిక రంగంలో భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకోవడంతో పాటు ఎంబెడెడ్, హార్డ్‌వేర్ తయారీ రంగాల్లో ఉద్యోగ అవకాశాలను పొందేందుకు ఆసక్తి ఉన్న గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంస్థ సభ్యులు కోరారు. మరిన్ని వివరాల కోసం కోఆర్డినేటర్ కల్పనా -- 96528 61315, సెంటర్ మేనేజర్ సుధీర్ -- 81252 46397 నంబర్లను సంప్రదించాలని అన్నారు.

# డ్రైనేజీ లేదు.. రోడ్డు లేదు..

24వ వార్డులో నరకం చూస్తున్న జనం !



**గుడివాడ,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** పట్టణంలోని 24వ వార్డు స్లీడర్ పేట అప్పికట్ల దేవసహాయం వీధిలో రోడ్డు సమస్య తీవ్రంగా ఉంది. సుమారు 35 సంవత్సరాల క్రితం నిర్మించిన రోడ్డు ప్రస్తుతం పూర్తిగా పాడైపోయి గుంతలమయంగా మారింది. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు రోడ్డుపైనే ప్రవహిస్తోంది. రోడ్డుపై పిచ్చి మొక్కలు, పచ్చగడ్డి మొలిచి పాములు సంచరిస్తుండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ సమస్యపై నెల రోజుల క్రితం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చినా అధికారులు స్పందించలేదని వీధి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టి తమ సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

# 'మేడ్ ఇన్ గుడివాడ' బ్రాండ్‌తో మహిళా ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్



**గుడివాడ,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్ కల్పించి 'మేడ్ ఇన్ గుడివాడ' బ్రాండ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ ప్రజావేదికలో మున్సిపల్ ఆర్పీలు, సమైక్య కమిటీ సభ్యులతో ఆయన సమావేశమయ్యారు. మహిళల నైపుణ్యాన్ని గుర్తించి ఆర్థికంగా బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించి అభినందించారు. గుడివాడకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు తేవడమే తన లక్ష్యమని, మంచి ఉత్పత్తితో పాటు బ్రాండింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ కూడా ముఖ్యమని ఎమ్మెల్యే అన్నారు. అమెరికా సహా అంతర్జాతీయ మార్కెట్లకు గుడివాడ ఉత్పత్తులను పంపే బాధ్యత తాను తీసుకుంటానని తెలిపారు. ఉత్పత్తుల తయారీకి సీఎస్ఆర్ నిధులు వినియోగిస్తామని, ఆసక్తి ఉన్న మహి ళలకు శిక్షణ ఇస్తామని చెప్పారు. ముఖ్యంగా ఫుడ్ ఇండస్ట్రీలో మహిళల కు విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. వారం రోజుల్లో మరో సమావేశం నిర్వహించి సమగ్ర ప్రణాళికతో రావాలని సూచించారు. సమావేశంలో టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు వేమూరి ప్రతిమ, సీఎంఎం బసవేశ్వరరావు, టీడీపీ నాయకులు, మెప్మా సీవోలు, ఆర్పీలు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సంఘం నేత పెద్దిరెడ్డి కన్నుమూత



**గుడివాడ,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** గుడివాడ డివిజన్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘ గౌరవ అధ్యక్షుడు పెద్దిరెడ్డి సీతారామయ్య (89సం) గత రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతి సంఘానికి తీరని లోటని గుడివాడ డివిజన్ అధ్యక్షులుగా అప్రతిహతంగా 15 సంవత్సరాలు పని చేయడమే గాక రాష్ట్ర సంఘ కార్యవర్గ సభ్యునిగా పెన్షనర్లకు విస్తృత సేవలు అందించడమే కాకుండా గుడివాడ సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులుగా గౌరవాధ్యక్షులుగా అనేక సేవలందించారని పెన్షనర్ సంఘ అధ్యక్షులు శంకరనాథ్ భవిరి, సంఘ కార్యవర్గ సభ్యులు, ట్రెజరీ అధికారి సిబ్బంది ఘన నివాళులర్పించారు.

# జాతీయ కరాటే పోటీల్లో గౌతమ్ స్కూల్ విద్యార్థుల సత్తా




**గుడివాడ,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** చెన్నైలో జరిగిన 23వ ఆల్ ఇండియా మవాతికా షిటోరియో ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ –2026లో గుడివాడ డా. కె.కె.ఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. అక్టోబర్ 4న చెన్నై తోరైపాకంలోని డి.బి.జైన్ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాల నుండి 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో 14 ఏళ్ల లోపు బాలుర వ్యక్తిగత కుమితె విభాగంలో గౌతమ్ విద్యార్థులు పతకాలు సాధించారని ప్రిన్సిపాల్ పి.లక్ష్మీప్రసాద్ తెలిపారు. ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు : 9వ తరగతి –డి.ఉజ్వల్, 8వ తరగతి –జి.మనీష్, కె.షమిక, 7వ తరగతి –కె.దేదీప్య, 3వ తరగతి –ఎన్.యోచన్. ద్వితీయ స్థానం : కె.చార్వి, ఎం.జితేంద్ర, కె.విజ్ఞత, టి.నాగ శాన్వి. తృతీయ స్థానం : కె.సాయి చరణ్, కె.కాషిక్, సి.హెచ్. షణ్ముక ప్రియ, సి.హెచ్.కాషిక్, కె.గౌతమ్ శ్రీ రుద్ర కార్తికేయలు కాగా, విజేతలను, కోచ్ ఎన్.వెంకటేశ్వరరావు లను పాఠశాల ప్రిన్సిపాల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, ప్రశాంతి అభినందించారు.

# అధిష్ఠానం చూపు రాధమ్మ వైపు.. పవన్ చర్చల్లోనూ రాధమ్మ పేరు?

● బీసీల్లో ఆర్థిక బలం.. అంగబలం.. ప్రజాబలం ఉన్న నాయకురాలిగా బండి రాధమ్మ పేరు

● జనసేన ఆవిర్భావం నుంచి పార్టీకి అంకితభావంతో సేవ.. వైద్య సేవారంగంలో ఉన్న భర్తతో కలిసి ప్రజలకు చేరువ



**అమలాపురం,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** అమలాపురం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ముఖ్యంగా చైర్‌పర్సన్ పదవి బీసీ మహిళకు దక్కే అవకాశం ఏర్పడితే ఎవరిని బరిలోకి దింపాలన్న అంశంపై రాజకీయ పార్టీల్లో అంతర్గత చర్చలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ నుంచి బీసీ మహిళా నాయకురాలు బండి రాధమ్మ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నట్లు స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన పార్టీ అమలాపురంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఇటీవల జరిగిన పార్టీ సమావేశాల్లో అభ్యర్థుల ఎంపిక, రిజర్వేషన్లపై చర్చ జరిగినట్లు వార్తలు వచ్చాయి. అమలాపురం మున్సిపాలిటీని జనసేన లక్ష్యంగా పెట్టుకున్నట్లు పార్టీ నేతలు వెల్లడించిన నేపథ్యంలో ఆశావహులపై ఆసక్తి పెరుగుతోంది.

**రాధమ్మకు కలిసి వచ్చే అంశాలు..** బీసీ వర్గాల్లో బండి రాధమ్మకు ఆర్థిక బలం, అంగబలం, ప్రజాబలం ఉన్నాయి. రాజకీయంగా పోటీ పడే సమయంలో పార్టీకి అవసరమైన సంస్థాగత బలం, కార్యకర్తలతో సమన్వయం, ప్రజలతో పరిచయాలు వంటి అంశాలు రాధమ్మకు అనుకూలంగా ఉన్నాయని ఆమె వర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా మహిళా నాయకురాలిగా ప్రజలతో మమేకమై పనిచేయడం, పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండటం, అవసరమైన సందర్భాల్లో ప్రజా సమస్యలపై స్పందించడం ఆమె రాజకీయ ప్రయాణంలో ప్రత్యేకతగా నిలిచాయని అనుచరులు చెబుతున్నారు.

**పవన్ కళ్యాణ్ చర్చల్లో రాధమ్మ పేరు?..** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్థాయిలో అమలాపురం మున్సిపల్ రాజకీయాలపై చర్చలు జరుగుతున్న సమయంలో రాధమ్మ పేరు కూడా పార్టీ వర్గాల్లో వినిపిస్తోందనే ప్రచారం ప్రస్తుతం ఆసక్తిని రేకెత్తిస్తోంది.

**జనసేన ఆవిర్భావం నుంచి అంకితభావంతో..** జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి బండి రాధమ్మ పార్టీ కార్యక్రమాల్లో కొనసాగుతూ, పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తున్నారని ఆమె అనుచరులు చెబుతున్నారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు స్థానికంగా మహిళా కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని పేర్కొంటున్నారు. పార్టీకి పదవులు వచ్చిన తర్వాత కాకుండా, పార్టీ నిర్మాణ దశ నుంచే పనిచేసిన నాయకులకు గుర్తింపు ఇవ్వాలన్న చర్చ జరిగితే రాధమ్మ పేరు కూడా పరిగణనలోకి వచ్చే అవకాశం ఉందని జనసేన వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**వైద్య సేవా కుటుంబం.. ప్రజాసేవకు మరో బలం..** వైద్య సేవారంగంలో ఉన్న తన భర్తతో కలిసి ప్రజలకు సేవ చేస్తూ బండి రాధమ్మ మంచి పేరు తెచ్చుకున్నారని ఆమె అనుచరులు చెబుతున్నారు. వైద్య సేవలతో ప్రజలకు దగ్గరగా ఉండే కుటుంబ నేపథ్యం కూడా రాధమ్మకు సామాజికంగా పరిచయాన్ని పెంచిందని వారు పేర్కొంటున్నారు. అవసరమైన వారికి తనవంతు సహాయం చేయడం, ప్రజలతో నేరుగా మమేకం కావడం, మహిళలు మరియు సాధారణ ప్రజల సమస్యలను తెలుసుకోవడం ద్వారా ఆమెకు ప్రత్యేక పరిచయం ఏర్పడిందని అనుచరులు చెబుతున్నారు.

**ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం..** రాజకీయాల్లో పదవి కన్నా ప్రజలతో సంబంధమే ముఖ్యమనే విధానంతో రాధమ్మ ముందుకు సాగుతున్నారని ఆమె వర్గాలు చెబుతున్నాయి. పార్టీ కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉండటం, స్థానిక సమస్యలపై స్పందించడం, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం ఆమెకు రాజకీయంగా బలం చేకూర్చిన అంశాలుగా వారు పేర్కొంటున్నారు. మహిళా నాయకత్వానికి ప్రాధాన్యం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో బీసీ మహిళకు చైర్‌పర్సన్ అవకాశం లభిస్తే, పార్టీ కోసం దీర్ఘకాలంగా పనిచేసిన మహిళా నాయకురాలికి అవకాశం ఇవ్వాలన్న వాదనలో భాగంగా రాధమ్మ పేరు ముందుకు వస్తోందని సమాచారం.

**రిజర్వేషన్ ఖరారుపైనే అసలు ఉత్కంఠ..** ప్రస్తుతం స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లపై రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ, న్యాయపరమైన పరిణామాలు కొనసాగుతున్నాయి. పట్టణ స్థానిక సంస్థల్లో బీసీలకు 33.33 శాతం రిజర్వేషన్ అమలుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నప్పటికీ, రిజర్వేషన్ అంశంపై న్యాయపరమైన పరిణామాలు చోటుచేసుకున్నాయి. అమలాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి తుది రిజర్వేషన్ ఏ కేటగిరీకి వస్తుందన్నది స్పష్టమైన తర్వాతే అభ్యర్థిత్వంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

**రాధమ్మకు అవకాశం వస్తే..** బీసీ మహిళకు చైర్‌పర్సన్ పదవి కేటాయించే పరిస్థితి ఏర్పడి, జనసేన పార్టీ నుంచి రాధమ్మకు అవకాశం ఇస్తే అది ఆమె రాజకీయ ప్రస్థానంలో కీలక మలుపుగా మారే అవకాశం ఉందని ఆమె అనుచరులు అభిప్రాయపడుతున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి సేవ.. ప్రజల్లో పరిచయం.. బీసీ వర్గాల్లో సామాజిక పునాది.. ఆర్థిక, అంగ, ప్రజా బలం ఉన్న నాయకురాలిగా గుర్తింపు.. వైద్య సేవా కుటుంబం ద్వారా ప్రజలతో అనుబంధం వంటి అంశాలను ఆమె వర్గాలు ప్రధాన బలాలుగా ప్రస్తావిస్తున్నాయి.

అయితే తుది నిర్ణయం రిజర్వేషన్ ఖరారు, కూటమి రాజకీయ సమీకరణాలు, స్థానిక పరిస్థితులు, జనసేన అధిష్ఠానం నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుంది. ఈ నేపథ్యంలో అమలాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పీఠం బీసీ మహిళకు దక్కే పరిస్థితి వస్తే.. జనసేనలో బండి రాధమ్మకే అవకాశం వస్తుందన్నది ఇప్పుడు అమలాపురం రాజకీయాల్లో ఆసక్తికర చర్చగా మారింది..

# పుట్రేల హెల్త్ క్లినిక్ ను ప్రారంభించిన ప్రత్యేక అధికారులు



**విస్సన్నపేట,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని పుట్రేల గ్రామంలో హెల్త్ క్లినిక్ ను ప్రత్యేక అధికారులు సిహెచ్ ప్రసాద్, ఎంపీడీవో సిహెచ్ చిన్నరాట్నాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు శివప్రసాద్, రామ మోహన్, డాక్టర్ అశ్విని దత్, కూటమి నాయకులు జి.వి.ఆర్, యువ నాయకులు వేణు కాంట్రాక్టర్ సర్వేశ్వరరావు, గ్రామపంచాయతీ ఈవో వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# సమాచార శాఖ మంత్రి సారధి కి ధన్యవాదాలు, అభినందనలు తెలిపిన ఏపీజెఫ్

● ఇళ్ల స్థలాలు, పెన్షన్ సౌకర్యం, వెల్ఫేర్ ఫండ్, తదితర జర్నలిస్ట్ సమస్యలు పరిష్కరించండి

● ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు పి రాజేష్ విజ్ఞప్తి



**అమరావతి,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వా హయంలో నిర్లక్ష్యానికి గురి అయిన జర్నలిస్టుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్న రాష్ట్ర సమాచార పౌర సంబంధాల మరియు హౌసింగ్ శాఖ మాత్యులు కోలుసు పార్ధ సారధి కి ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు పి.రాజేష్ బృందం ధన్యవాదాలు తెలిపింది.అదే విధంగా మీడియా అక్రిడిటేషన్ పారదర్శకంగా రికార్డు సృష్టించినందుకు జాతీయస్థాయిలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖకు "స్కోచ్ సిల్వర్"ప్రతిష్టాత్మక అవార్డు లభించినందుకు మంత్రి కొలుసు పార్ధసారథి మరియు డైరెక్టర్ విశ్వనాథులను ఏపీజేఎఫ్ అభినందించింది. ఈ సందర్భంగా ఏ పి.జె.ఎఫ్. రాష్ట్ర అధ్యక్షులు పి.రాజీవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వము రద్దు చేసిన వివిధ జర్నలిస్ట్ సంక్షేమ కమిటీలలో తిరిగి యూనియన్లకు స్థానం కల్పించినందుకు, జర్నలిస్ట్ హెల్త్ కార్డు పొడిగింపు ఇవ్వటం,, అదేవిధంగా జర్నలిస్టులకు అవార్డులను ప్రకటిస్తూ జీవో ఇచ్చినందుకు మంత్రికి రాజేష్ ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మరికొన్ని సంక్షేమ పథకాలను తిరిగి పునరుద్ధరించ వలసిందిగా ఆయన మంత్రి నీ కోరారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రవేశపెట్టిన జర్నలిస్టుల బీమా సౌకర్యాన్ని 20 లక్షలకు పెంచి పునర్ధించమని, ప్రజా సంక్షేమే ధ్యేయంగా ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధాన కర్తలు గా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్తున్న రాష్ట్రంలోని 20 సం.రాలు దాటిన జర్నలిస్ట్ లకు అనేక రాష్ట్రాలలో అమలులో ఉన్న విధంగా "జర్నలిస్టుల పెన్షన్స్ స్కీమ్" ఆంధ్ర ప్రదేశ్ లో కూడా అమలులోకి తేవలసిందిగా మంత్రినీ రాజేష్ కోరారు. అదేవిధంగా తొందర్లో జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్య పరిష్కారం చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు పీర్ల శివ రాజేష్ మంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అనిల్ సిక్స్ టీవీ బ్యూరో పవన్, 99 టీవీ ప్రతినిధులు సూర్య బ్యూరో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.....

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## -మైలవరం సబ్ ఇన్స్పెక్టర్ కె.సుధాకర్

● నూజివీడు రోడ్డులో డ్రైవర్లు,పట్టణ ప్రజలకు రోడ్ సేఫ్టీ,మహిళా భద్రతపై అవగాహన





**మైలవరం,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని మైలవరం సబ్ ఇన్స్పెక్టర్ కె.సుధాకర్ పేర్కొన్నారు .ఆపరేషన్ "త్రిశూల్" కార్యక్రమంలో భాగంగా మైలవరం పట్టణంలోని నూజివీడు రోడ్డులో రోడ్ సేఫ్టీ, మహిళా భద్రతపై డ్రైవర్లు, పట్టణ ప్రజలకు బుధవారం సాయంత్రం ఎస్ఐ సుధాకర్ అవగాహన కల్పించారు. విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు,ఐపీఎస్ ఆదేశాలు, డీసీపీ రూరల్ లక్ష్మీనారాయణ, ఐపీఎస్ సూచనలు, ఏసీపీ మైలవరం పి.రామచంద్రరావు ఆధ్వర్యంలో, మైలవరం సీఐ కె.కిషోర్ బాబు పర్యవేక్షణలో, మైలవరం ఎస్ఐ కె.సుధాకర్ మరియు పోలీస్ సిబ్బందితో కలిసి మైలవరం పట్టణంలో ఆపరేషన్ "త్రిశూల్" పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మైలవరం పట్టణంలోని పంచదార సెంటర్ వద్ద ప్రజలు, వాహనదారులు మరియు స్థానికులకు రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ నిబంధనలు, మహిళల భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించా లని, వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరించాలని తెలియజేశారు. మహిళల భద్రతకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితు ల్లో పోలీసుల సహాయం పొందే విధానం, మహిళ లు మరియు బాలికలపై వేధింపులు జరిగినప్పు డు వెంటనే పోలీసులకు సమాచారం అందించా లని కోరారు.



**ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు:** మైలవరం,నూజివీడు రోడ్డులో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఎస్ఐ సుధాకర్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.రహదారికి రెండు వైపులా దుకాణాల ఎదుట రోడ్డుపై ఉన్న వస్తువులు, బోర్డులు, వాహనాలు మరియు ఇతర సామగ్రిని తీయించారు.సంబంధిత షాపుల యజమానులకు సూచనలు ఇచ్చి, ట్రాఫిక్‌కు ఆటంకంగా ఉన్న ప్రాంతాలను క్లియర్ చేయించి, వాహనాల రాకపోకలు సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకున్నారు. దుకాణదారులు రోడ్లు, ఫుట్ పాత్‌లను ఆక్రమించకుండా, షాపుల ఎదుట వాహనాలు మరియు వస్తువులను ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే విధంగా ఉంచకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు.ఆపరేషన్ "త్రిశూల్"లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, మహిళల భద్రత మరియు ప్రజల రక్షణ కోసం ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఎస్ ఐ తెలియజేశారు.

# వేలేరు, బొమ్ములూరులో అభివృద్ధి పనులకు శ్రీకారం

● మిత్రధర్మంతో ముందుకు సాగాలి.. కూటమి నేతలకు యార్లగడ్డ సూచన





**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వేలేరు, బొమ్ములూరు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వేలేరులో హెచ్ఏఎల్ సీఎస్ఆర్ నిధులతో రూ.50 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బంగారు రుణాలు, లాకర్ల సౌకర్యాలను ప్రారంభించి, రైతులకు రుణాలు, డివిడెండ్లు అందజేశారు. గ్రామ అభివృద్ధికి గత రెండేళ్ల మూడు నెలల్లో రూ.6.75 కోట్లు వెచ్చించినట్లు ఎమ్మెల్యే యార్లగడ్డ తెలిపారు. అంతర్గత రహదారులకు రూ.75 లక్షలు కేటాయించనున్నట్లు, మరో రూ.1.50 కోట్ల సీఎస్ఆర్ నిధుల కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. రూ.60 లక్షలతో రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు.

**బుడమేరు సమస్యకు శాశ్వత పరిష్కారం:** హనుమాన్‌జంక్షన్--గుడివాడ రహదారి నిర్మాణానికి డీపీఆర్ సిద్ధమైందని, సుమారు రూ.1,200 కోట్ల వ్యయం అవుతుందని ఎంపీ బాలశౌరి తెలిపారు. బుడమేరు సమస్యకు పరిష్కారంగా భూసేకరణతో కలిపి రూ.104 కోట్లతో వంతెన, ఇతర పనులకు నిధులు మంజూరయ్యాయని చెప్పారు. భూసేకరణ పూర్తయితే వంతెన పనులు వేగవంతం చేస్తామన్నారు.సహకార సంఘాలను పూర్తి స్థాయి బ్యాంకింగ్ కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నామని నెట్టెం రఘురామ్ తెలిపారు. బొమ్ములూరులో రూ.16.67 లక్షలతో నిర్మించిన గోడౌన్, రూ.5.25 లక్షలతో ఏర్పాటు చేసిన సచివాలయ సమావేశ ప్రాంగణాన్ని ప్రారంభించారు. రూ.30 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు మిత్రధర్మాన్ని పాటిస్తూ సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే యార్లగడ్డ సూచించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడువుతీరిన పురుగుమందులు విక్రయించకండి

● వ్యవసాయ అధికారి కె.సిహెచ్.సూరిబాబు ● పురుగు మందుల షాపులను తనిఖీ చేసిన సూరిబాబు





**జి.కొండూరు,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** గడువుతీరిన పురుగుమందులు విక్రయించకూడదని మండల వ్యవసాయ అధికారి కె.సిహెచ్.సూరిబాబు పురుగు మందుల షాపుల యజమానులను ఆదేశించారు. జి.కొండూరు గ్రామంలోని ఎరువులు మరియు పురుగు మందుల షాపులను సూరిబాబు బుధవారం తనిఖీ చేశారు.ముఖ్యంగా బయో ప్రొడక్ట్స్ ఉత్పత్తులు, మరియు నిల్వలు పరిశీలించారు.షాపుల్లో ఎరువులు, పురుగు మందుల స్టాక్ రిజిస్టర్లు, స్టాకు బోర్డులు, సోర్స్ ఆఫ్ బయోస్టిమిలెంట్ సర్టిఫికెట్స్ ను తనిఖీ చేశారు.

**పత్తిలో ఆకు మచ్చ తెగులు నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలి:** ప్రస్తుతం పత్తి పొలాల్లో ఆకు మచ్చ తెగులు నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాల ని మండల వ్యవసాయ అధికారి కె.సిహెచ్. సూరిబాబు రైతులకు సూచించారు.రైతులతో కలిసి బుధవారం ప్రత్తి పొలాలను పరిశీలించా రు.అనంతరం ఆయన ఆకు మచ్చ తెగులు నివారణకు పలు సూచనలు చేశారు. మొదటగా అజాక్సీస్ట్రోబిన్ ప్లస్ డైఫెనోకోనజోల్ మందు (Amistar Top) 200 మిల్లీ లీటర్లు ఒక ఎకరాకు 200 లీటర్ల నీటిలో ప్లస్ 13:0:45(మల్టికే అనే ముందు) 1 కిలో ఒక ఎకరాకు రెండు కలిపి పిచికారి చేయాలని రైతులకు తెలియజేశారు. 10 రోజుల తర్వాత సాఫ్ అనే మందు 500 గ్రాములు / ఎకరాకు పిచికారి చేయాలన్నారు. ఆకు మచ్చ తెగులు ఉన్న పొలాలకు యూరియా వినియోగాన్ని తగ్గించాలని,అలాగే పొటాష్ ఎరువుల వినియోగాన్ని పెంచాలని తెలిపారు. ఎకరాకు 20 కిలోల పొటాష్ ఎరువులు వాడాలన్నారు.

# మహోత్సవాలకు మహా సన్నాహాలు...

● మూడు ప్రధాన ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు ● ఎంతమంది వచ్చినా ఎక్కడా ఇబ్బంది లేకుండా సౌకర్యాలు

● అధికారులు ప్రణాళికాయుత సమన్వయంతో పనిచేయాలి ● ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** విజయవాడకు ప్రత్యేకమైన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలతో పాటు సరస్ అజీవిక మేళా, విజయవాడ ఉత్సవ్--2.0 కూడా ఒకేసమయంలో జరగనున్న నేపథ్యంలో సమన్వయ శాఖల అధికారులు పటిష్ట సమన్వయంతో పనిచేయాలని.. ఉత్సవాలను విజయవంతం చేయడంలో కీలక భాగస్వాములు కావాలని ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అధికారులతో సమావేశ మయ్యారు. ఉత్సవాలకు చేస్తున్న ఏర్పాట్లపై చర్చించారు. ఈసారి వివిధ రాష్ట్రాల నుంచి కూడా ప్రముఖులు హాజరుకానున్నారని.. అదే సమయంలో సామాన్య భక్తులు, సందర్శకులకు పెద్దపీట వేస్తూ చేస్తున్న ఏర్పాట్లపై సమీక్షించారు. ఇంకా ఏవైనా పనులు మిగిలియుంటే యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. దసరా ఉత్సవాలు ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా ప్రతి శాఖకు కేటాయించిన బాధ్యతలను ముందస్తు ప్రణాళికలకు అనుగుణంగా నిర్వర్తించాలని సూచించారు. భక్తులకు సంతృప్తికరమైన దర్శన అనుభవం కల్పించడంతో పాటు వారికి నగర పర్యటన ప్రత్యేక ఉత్సవాల ద్వారా మధురానుభూతులను మిగిల్చేలా చూడాలన్నారు. సరస్ మేళాలో దేశం నలుమూలల నుంచి స్వయం సహాయక సంఘాల మహిళల ఉత్పత్తులతో దాదాపు 650 స్టాళ్లను ఏర్పాటు చేయడం జరుగుతోందని.. అదే విధంగా వినూత్న కార్యక్రమాలతో విజయవాడ ఉత్సవ్ వేదిక కానుందన్నారు. ప్రముఖుల పర్యటనలు, వేదికల ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక పోటీలు, ఫుడ్ ఫెస్టివల్స్, క్రీడాపోటీలు తదితరాలపైనా సమావేశంలో చర్చించి.. ప్రజల భాగస్వామ్యంతో ఉత్సవాల నిర్వహణను విజయవంతం చేయడంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో వెన్నెల శ్రీను, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం వైఎస్ జగన్ ను కలిసిన వైసిపి మైనార్టీ నేత ఆయుబ్ ఖాన్

**పెడన,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిను మాజీ పెడన మున్సిపల్ కౌన్సిల్ పక్ష నాయకులు, వైసిపి మైనార్టీ విభాగం రాష్ట్ర నాయకులు అయుబ్ ఖాన్ కలిశారు. బుధవారం తాడేపల్లిలోని ఆయన నివాసంలో వైయస్ జగన్ ను మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా వైయస్ జగన్ వైసిపి మైనార్టీ నేత అయుబ్ ఖాన్ తో మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెడన నియోజకవర్గ ఇంచార్జ్ ఉప్పాల రమేష్(రాము )తో కలసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. పెడన మున్సిపాలిటీలో చైర్మన్ సీట్ తో పాటు మెజార్టీ కౌన్సిలర్ సీట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. నియోజవర్గంలోని పెడన గూడూరు, బంటుమిల్లి కృత్తివెన్ను మండలాల్లో వైయస్సార్సీపి తరపున పోటీ చేసే ఎంపీపీలు జడ్పీటీసీలు సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం పాటుపడాలని పేర్కొన్నారు. నాయకులందరూ ఐకమత్యంగా



ఉండి పెడన నియోజవర్గ స్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింతగా బలోపేతం చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని వైయస్ జగన్ సూచించారని అయుబ్ ఖాన్ తెలిపారు

# నేడు పటమటలో 'కౌశలం' ఉద్యోగ మేళా

**జి.కొండూరు,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కౌశలం ఉద్యోగ మేళా లలో భాగంగా నేడు అనగా అక్టోబర్ 8 వ తేదీ గురువారం 6వ విడత ఉద్యోగ ఎంపికలు విజయవాడ పటమట లోని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమ్యూనిటీ(విఎంసి) హాల్ లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో (జి ఎస్ డబ్ల్యూ ఎస్)ఎం.స్వరూప రాణి బుధవారం ప్రకటనలో తెలిపారు. సీఎస్ఏ- కస్టమర్ సర్వీస్ అసోసియేట్-మెడ్ ప్లస్ రిటైల్ కు ఏదైనా డిగ్రీ విద్యార్హత కలిగి ఉండాలి. ప్రాథమిక కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి సమాచార నైపుణ్యం, వినియోగదారులకు సేవ వంటి నైపుణ్యం అవసరం. అనుభవం అవసరం లేదు.ఏపీలోనే ఉద్యోగ అవకాశం.జీతం ఏడాదికి రూ. 2.07 లక్షల నుంచి రూ.2. 40 లక్షల వరకు ఉంటుంది.అలాగే ఫార్మాసిస్ట్- మెడ్ ప్లస్ కు రిటైల్ కు డి-ఫార్మ్/బి.ఫార్మ్, ఫార్మస్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (పీసీఐ)విద్యార్హత ఉండాలి. 5 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి.జీతం ఏడా దికి రూ. 2.60 లక్షల నుంచి రూ.3.12 లక్షల వరకు ఉంటుంది. ఏపీలో ఉద్యోగం చేయాలి.మందుల పంపిణీ, ఇన్వెంటరీ స్టాక్ నిర్వహణ,సమాచార నైపుణ్యం, వినియోగ దారులకు సేవ వంటి నైపుణ్యాలు అవసరం. మరిన్ని వివరాలకు 91544 09608/ 81794 79789 సంప్రదించాలని సూచించారు. కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు నాలుగు విడతలుగా నిర్వహించి నట్లు తెలిపారు.ఈ కౌశలం ఈ కార్యక్రమంలో Green Tech Industries India Private Limited- MTE Serbia కంపెనీ ఆధ్వర్యంలో 800 Machine Operator పోస్టులకు నిరుద్యోగ యువతను ఎంపిక చేయనున్నట్లు స్వరూప రాణి పేర్కొన్నారు.ఈ పోస్టులకు 10 వ తరగతి/ ఇంటర్మీడియట్ / డిగ్రీ / ITI ఏదైనా ట్రేడ్ / ఏదైనా డిప్లొమా / బి.టెక్ మెకానికల్ చదివి ఉండాలని తెలిపారు.కేవలం పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులనీ, 18 నుంచి 32 సంవత్సరాలు వయస్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు.జచీజ యంత్ర ప్రక్రియ, జచీజ యంత్ర నిర్వహణ, జచీజ ప్రాథమిక అంశాలు, యంత్ర నిర్వహణ లో నైపుణ్యం ఉండాలని తెలిపారు.నాయుడుపేట, తిరుపతి జిల్లా ఉద్యోగం చేయాల్సి ఉంటుందని, వేతనం రూ. 15,000 నుంచి రూ. 16,500 ఇవ్వడం జరుగు తుందని తెలియజేశారు.పై అర్హతలు కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఉద్యోగ ఎంపిక ప్రక్రియకు హాజరై తమ విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగం పొందాలని సూచించారు.

# జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మిల్క్ యూనియన్ జిల్లా డైరెక్టర్ ఎన్ వాణిశ్రీ



**విస్సన్నపేట,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ దాసరి బాలవర్ధన రావుకు జిల్లా డైరెక్టర్ ఎన్ వాణిశ్రీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయురారోగ్యాలతో ఆ దేవదేవుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను అని ఆమె చెప్పారు.

# ఫల పుష్ప ఔషధ మొక్కలను పరిశీలించిన ఎంపీడీవో - సిహెచ్ చిన్న రాట్నాలు



**విస్సన్నపేట,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో కోనేరు ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాకర్ సోలార్ లైట్లు తదితరాల మధ్య ఫల పుష్ప ఔషధ మొక్కలను ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు తిరువూరు ఏఎంసి వైస్ చైర్మన్ వైభవ జ్యూయలరీ అధినేత కుక్కడపు వెంకట నాగేశ్వరరావు అందించటంతో ఎంపీడీవో సిహెచ్ చిన్న రాట్నాలు ప్రత్యక్షంగా పరిశీలించారు. 300 మొక్కలు ఉదయం వైభవ్ జ్యూయలరీ అధినేత చేతుల మీదుగా నాటనట్లు చెప్పారు.

# పెడన పట్టణంలో పారిశుద్ధ్య వాహనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

**పెడన,అక్టోబర్ 7 (వార్తాప్రభ) :** పెడన పట్టణ మున్సిపల్ కార్యాలయంలో రూ.12.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 19 తోపుడు బండ్లు ట్రాక్టర్ ట్రక్కును పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ బుధవారం ప్రారంభించారు. పెడన పట్టణంలోని పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించేందుకు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి



చేస్తామని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. పట్టణ పరిశుభ్రత పారిశుద్ధ్య నిర్వహణలో మున్సిపల్ సిబ్బంది మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్యామలయ్య అజీమ్ వాహబ్ ఖాన్ హామీదుల్ల నాయకులు మున్సిపల్ కమిషనర్ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188